వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com

# ప్రజా స్వేచ్ఛ

PRAJA SWECHA

రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక



హైదరాబాద్ | సంచిక : 24 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-




# నాగోల్ కొత్త సీఐగా మహ్మద్ మబ్బులీ జానీ బాధ్యతలు

**శుభాకాంక్షలు తెలిపిన తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్డ్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు మరియు తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి హైకోర్టు న్యాయవాది**

నాగోల్, ఆగస్టు 13,–ప్రజా స్వేచ్ఛ

నాగోల్ పోలీస్ స్టేషన్ కొత్త ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా మహ్మద్ మబ్బులీ జానీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి, కాంగ్రెస్ నాయకులు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి మరియు హైకోర్టు న్యాయవాది తరిగొప్పుల అమరేందర్ ప్రజాపతి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం నాగోల్‌లోని పోలీస్ స్టేషన్ ఆవరణలో జరిగింది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ జానీకి బొకే, శాలువాతో సత్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులు చేస్తున్న కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు ఎంత అవసరమో వివరించారు. కొత్తగా వచ్చిన సీఐ జానీ, నాగోల్ ప్రాంతంలో శాంతి భద్రతలను మరింత మెరుగుపరచాలని, ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీఐ మహ్మద్ మబ్బులీ జానీ మాట్లాడుతూ, నాగోల్ ప్రాంతంలో శాంతి భద్రతలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. ప్రజల సహకారంతో నేరాలను అరికట్టి, సురక్షితమైన వాతావరణాన్ని కల్పిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా యువత, మహిళల భద్రతకు సంబంధించి ప్రత్యేక చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియంత్రణపై దృష్టి సారించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని వెల్లడించారు. తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి, అమరేందర్ ప్రజాపతి ఇచ్చిన సత్కారానికి సీఐ జానీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలు కొత్త సీఐ రాకతో మరింత భద్రత, శాంతిభద్రతలు మెరుగుపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

వీలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలుబడుతున్న
ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక
తెలుగు మాసపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన ప్రతి మండలం నుండి విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
+91 9381910611 , 7989289492

www.prajaswecha.com
# ప్రజా స్వేచ్ఛ
PRAJA SWECHA
రాజకీయ, సామాజిక, సంస్కృతిక, మాసపత్రిక




హైదరాబాద్ | సంచిక : 24 | సంపుటి : 2 | ఎడిటర్ : తరిగొప్పుల లక్ష్మి మహేందర్ ప్రజాపతి | ఆగష్టు 2025 | పేజీలు : 08 | వెల : రూ 10/-



## బంగారం దిగుమతులపై సుంకాలు ఉండవు..

- దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ


**న్యూఢిల్లీ,**
రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా భారత్ సహా ప్రపంచంలోని పలు దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. రష్యా చమురు కొనుగోలు కారణంతో న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, ట్రంప్ నిర్ణయంతో దిగుమతి చేసుకునే బంగారు కడ్డీలపై సుంకాల పెంపు వర్తిస్తుందా? లేదా? అనే విషయంపై సందిగ్ధత నెలకొంది. దీనిపై అధ్యక్షుడు ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. 'బంగారం' లాంటి వార్త చెప్పారు. బంగారం దిగుమతులపై అదనపు సుంకాలు ఉండవని స్పష్టం చేశారు.ఒక కేజీతోపాటు 100 ఔన్సుల

-మిగతా 3 లో

# ఉద్యోగులకు సెలవులు రద్దు

## తెలంగాణకు భారీ వర్ష సూచనతో అప్రమత్తం


- 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఆదేశం
- కరెంట్, మంచినీటి ఇబ్బంది రాకుండా చర్యలు
- అధికారులు, కలెక్టర్లతో సిఎం రేవంత సమీక్ష






**హైదరాబాద్,**
తెలంగాణలో రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. అధికారులు, జిల్లా కలెక్టర్లు, మంత్రులు అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మూడు రోజుల పాటు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

-మిగతా 3 లో



## బీఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

- భారీ వర్షాల నేపథ్యంలో వాయిదా వేసినట్లు ప్రకటన
- బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన
- వాతావరణం అనుకూలించిన తర్వాతే ఈ సభ నిర్వహణ
- త్వరలోనే మళ్లీ సభ నిర్వహణ తేదీ ప్రకటిస్తామన్న గంగుల

**కరీంనగర్,**
కరీంనగర్ వేదికగా బిఆర్ఎస్ నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభను వాయిదా వేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ కదనభేరి పేరిట నిర్వహించ తలపెట్టిన బీసీ గర్జన సభను మరోసారి వాయిదా వేసింది. భారీ వర్ష సూచన నేపథ్యంలో ఈ భారీ బహిరంగ సభను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు కరీంనగర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నేత గంగుల కమలాకర్.. తన ఎక్స్ ఖాతా వేదికగా ప్రకటన చేశారు. భారీ వర్ష సూచన కారణంగానే ఈ సభను వాయిదా

-మిగతా 3 లో



## మూగజీవాలైన కుక్కలు పెద్ద సమస్య కాదు..

సుప్రీం ఆదేశాలపై రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,**
ఢిల్లీ వీధుల్లో కుక్కలు కనిపించరాదని సుప్రీంకోర్టు సోమవారం ఢిల్లీ ప్రభుత్వ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. వీధి కుక్కలన్నింటినీ సాధ్యమైనంత త్వరితంగా స్టెరిలైజ్ చేసి షెల్టర్లకు తరలించాలని సుప్రీంకోర్టు ఢిల్లీ-ఎన్‌సీఆర్ అధికారులను ఆదేశించింది. అయితే, దేశ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలపై జంతు ప్రేమికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో సుప్రీం ఆదేశాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. మనం రోజు రోజుకూ సైన్స్, మానవత్వం లేని ప్రాచీన యుగంలోకి వెళ్లిపోతున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. 'మూగజీవాలైన కుక్కలు సమాజంలో పెద్ద సమస్య కాదు. వాటిని పూర్తిగా నిర్మూలించడం సరైన చర్య కాదు. ప్రజలకు భద్రత కల్పించాలనుకుంటే వాటికి స్టెరిలైజేషన్, టీకాలు వేయడం వంటి చర్యలు

-మిగతా 3 లో

## బండి సంజయ్‌కు కేటీఆర్ లీగల్ నోటీస్ జారీ

- నిరాధార ఆరోపణలతో ప్రతిష్టకు భంగం




**హైదరాబాద్,**
కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, కల్వకుంట్ల తారక రామారావు మంగళవారం లీగల్ నోటీసులు పంపించారు. ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అవాస్తవమని, నిరాధారమైనవని, అవి తన ప్రతిష్టను దిగజార్చే ఉద్దేశంతో చేసినవని కేటీఆర్ లీగల్ నోటీసులో పేర్కొన్నారు. ఈ నెల 8వ తేదీన బండి సంజయ్ నిర్వహించిన పత్రికా సమావేశంలో చేసిన

-మిగతా 3 లో

## పాక్ ఆర్మీ చీఫ్‌కు ట్రంప్ బిగ్ గిఫ్ట్..

### బలూచ్ ఆర్మీని అంతర్జాతీయ ఉగ్రసంస్థగా గుర్తించిన అమెరికా

- అసిం మునీర్ పర్యటన వేళ అగ్రరాజ్యం అమెరికా కీలక నిర్ణయం
- తాజాగా మజీద్ బ్రిగేడ్‌ను కూడా బీఎల్ఏలో భాగంగానే భావిస్తున్నట్టు ప్రకటణ




**న్యూఢిల్లీ,**
పాకిస్థాన్ ఆర్మీ ఫీల్డ్ మార్షల్ సయ్యద్ అసిం మునీర్ పర్యటన వేళ అగ్రరాజ్యం అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్‌లో ప్రత్యేక దేశం కోసం పోరాడుతూ అక్కడి సైన్యానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ , దానికి చెందిన మజీద్ బ్రిగేడ్ ను విదేశీ ఉగ్రవాద సంస్థలుగా గుర్తించింది. బీఎల్ఏని 2019లోనే.. 'స్పెషల్లీ డెజిగ్నేటెడ్ గ్లోబల్ టెర్రరిస్ట్ (ఎస్‌డీజీటీ)' జాబితాలో చేర్చిన అమెరికా.. తాజాగా మజీద్ బ్రిగేడ్‌ను కూడా బీఎల్ఏలో భాగంగానే భావిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు యూఎస్ విదేశాంగ మంత్రి మార్కో రూబియో కీలక ప్రకటన చేశారు.

-మిగతా 3 లో

## గెలుపు కోసం బీఆర్ఎస్, బీజేపీల వ్యూహాలు


### రేవంత్‌రెడ్డికి సవాల్‌గా జూబ్లీహిల్స్

- బీసీ రిజర్వేషన్లతో పాటు.. స్థానిక ఎన్నికలు
- ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు



**హైదరాబాద్**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, బిసి రిజర్వేషన్లు, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్య వంటి సమస్యలు ఇప్పుడు కాంగ్రెస్‌కు సవాల్‌గా మారనున్నాయి. కబుర్లతో కాలక్షేపం చేస్తే ఇవి చుట్టుముట్టుకుంటాయి. సమయం దగ్గర పడుతోంది. వీటిని ఎలా పరిష్కరిస్తారన్నది రేవంత్ సమర్థతపైనే ఆధారపడి ఉంటుంది. దీనికితోడు పార్టీలోఐక్యత అన్నది డొల్లగా మారింది. మంత్రులు ఎవరికి వారు యమునా తీరం అన్న చందంగా ఉంది. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్ష నటరాజన్

-మిగతా 3 లో




### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

సృష్టి ఫర్టిలిటీ కేసు సిట్‌కు అప్పగింత

**హైదరాబాద్,**
సృష్టి ఫెర్టిలిటీ స్కాం కేసును ప్రభుత్వం సిట్‌కు అప్పగించింది. ఇందులో అనేక దందాలు తోడవ్వడంతో దీనిపై లోతైన విచారణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ కేసును సిట్‌కు అప్పగించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. మంగళవారంఈ కేసుకు సంబంధించిన విషయాలను హైదరాబాద్ నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్

-మిగతా 3 లో


## మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి..?

- నేను, మా అన్న ఇద్దరం సమర్థులమే..
- కోమటిరెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్**
మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. నేను, మా అన్న ఇద్దరం సమర్థులమే.. ఇద్దరం గట్టిగా ఉన్నాం.. మంత్రి పదవులు ఇస్తే తప్పేంటని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నిలదీశారు. నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని. పార్లమెంట్ ఎన్నికల సమయంలో రెండవసారి ప్రామిస్ చేసినప్పుడు తెలియదా మేమిద్దరం

-మిగతా 3 లో




## నీళ్లు ఇవ్వకుంటే యుద్ధమే..

మళ్లీ వార్నింగ్ ఇచ్చిన బిలావల్ భుట్టో

**ఇస్లామాబాద్**
పాకిస్థాన్ అదే పనిగా యుద్ధం వార్నింగ్ ఇస్తోంది. పాక్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునీర్ తర్వాత ఇప్పుడు ఆ దేశ రాజకీయ నేత బిలావల్ భుట్టో( తాజాగా మళ్లీ హెచ్చరిక చేశారు. ఒకవేళ సింధూ జలాలను ఇండియా నిలిపివేస్తే, అప్పుడు

-మిగతా 3 లో

# శిక్షాకాలాన్ని పూర్తి చేసుకున్న దోషుల్ని విడిచిపెట్టండి..


### సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. జీవితకాల శిక్ష అనుభవించి, శిక్షా కాలాన్ని పూర్తి చేసుకున్న దోషులను విడిచి పెట్టాలని ఆదేశించింది. సుఖ్‌దేవ్ పెహల్వాన్ కేసులో అత్యున్నత న్యాయస్థానం ఈ తీర్పును ఇచ్చింది. 2002లో జరిగిన నితీశ్ కటారా మర్డర్ కేసులో సుఖ్‌దేవ్ దోషిగా శిక్షను అనుభవించాడు. అయితే 20 ఏళ్ల శిక్షాకాలాన్ని అతను పూర్తి చేసుకున్నాడని, అతన్ని జైలు నుంచి రిలీజ్ చేయాలని కోర్టు ఆదేశాలు ఇచ్చింది.సుఖ్‌దేవ్ పెహల్వాన్ లాంటి దోషులు.. నిర్దేశిత కాలం వరకు శిక్షను అనుభవించి ఉంటే, వాళ్లను రిలీజ్ చేయాలని కోర్టు తన తాజా తీర్పులో వెల్లడించింది. జైలు శిక్షా కాలాన్ని తగ్గించేందుకు రెమిషన్ అవసరం లేదని కోర్టు చెప్పింది.

# భారత్‌పై యూఎస్ టారిఫ్‌లు
# రష్యా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ



**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో చర్చలకు సమయం దగ్గరపడుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా చమురు కొనుగోలు కారణంగా భారత్‌పై అమెరికా విధించిన భారీ సుంకాలు మాస్కో ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ అని వ్యాఖ్యానించారు. వైట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు.అమెరికా విధిస్తున్న వాణిజ్య ఆంక్షలకుతోడు అంతర్జాతీయ ఒత్తిళ్లతో రష్యా ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నదని ట్రంప్ పేర్కొన్నారు. 'రష్యా ఆర్థిక పరిస్థితి ప్రస్తుతం ఏమంత బాగోలేదు. అమెరికా విధిస్తున్న వాణిజ్య ఆంక్షలు, అంతర్జాతీయ ఒత్తిళ్లతో మాస్కో ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిన్నది. రష్యా తమ దేశాన్ని తిరిగి నిర్మించుకోవాల్సి వస్తుంది. అది చాలా పెద్దదేశం. రాణించడానికి అనేక అవకాశాలున్నాయి. వారివద్ద నుంచి అత్యధికంగా చమురు కొనే దేశం భారత్‌పై 50 శాతం టారిఫ్ వేస్తామని మేం హెచ్చరించాం. చెప్పినట్లే చేశాం. ఇది ముమ్మాటికీ రష్యాకు పెద్ద దెబ్బ' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఇక రష్యా అధ్యక్షుడు పుతిన్ అమెరికా పర్యటనకు రానుండటం ఎంతో గౌరవప్రదంగా భావిస్తున్నట్లు ట్రంప్ చెప్పారు. పుతిన్‌తో నిర్మాణాత్మక సంప్రదింపులు జరుగుతాయని భావిస్తున్నట్లు పేర్కొన్నారు.

# తిక్కరేగిందంటే బ్రహ్మోస్‌తో అంతుచూస్తాం

### పాక్ ప్రేలాపనలపై మండిపడ్డ మిథున్
### బిలావల్ భుట్టో వ్యాఖ్యలపై ఆగ్రహం



**కోల్‌కతా,-ప్రజా స్వేచ్ఛ**

భారత్‌తో యుద్ధం రావొచ్చంటూ పిచ్చి ప్రేలాపనలు చేసిన పాక్ నేత బిలావల్ భుట్టోపై బీజేపీ నేత మిథున్ చక్రవర్తి మండిపడ్డారు. తిక్కరేగిందంటే మిసైళ్ల వర్షం కురిపిస్తామని హెచ్చరించారు.ఇలాంటి వ్యాఖ్యలకు మాకు తిక్క రేగిందంటే వరుస పెట్టి బ్రహ్మోస్ క్షిపణులను ప్రయోగిస్తామని అంటూ గట్టి వార్నింగ్ ఇచ్చారు. భారత డ్యాములు కూల్చేస్తామంటూ పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలపై కూడా మిథున్ చక్రవర్తి తనదైన శైలిలో ఘాటు- వ్యాఖ్యలు చేశారు. '140 కోట్ల మంది మూత్ర విసర్జన కోసం డ్యామ్ కట్టే ఆలోచనలో ఉన్నాము. ఆ తరువాత డ్యామ్ గేట్లు- తెరిస్తే భారీ సునామీ వస్తుంది. ఇదంతా బిలావల్‌ను ఉద్దేశించి అన్నాను. పాక్ ప్రజలపై నాకు ఎలాంటి కోపం లేదు' అని మిథున్ చెప్పారు. అమెరికా మద్దతు లభించడమో మరొకటో తెలీదు కానీ గత కొద్ది రోజులుగా పాక్ నేతలు మళ్లీ పిచ్చి ప్రేలాపనలు మొదలెట్టారు. అమెరికా వేదికగా పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ అణు హెచ్చరికలు చేశారు. తమ దేశ ఉనికికి ముప్పు వచ్చిన పక్షంలో తమతో పాటు- సగం ప్రపంచం అంతమైపోతుందంటూ ఉన్మాదంతో ఊగిపోయారు. ఈ క్రమంలో పీపీపీ పార్టీ నేత బిలావల్ భుట్టో కూడా రెచ్చిపోయారు. ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. యుద్ధం మినహా మరో ప్రత్యామ్నాయం లేని పరిస్థితి భారత్ కల్పిస్తోందంటూ అన్యాయంగా బెదిరింపులకు దిగారు. పాక్‌తో ఘర్షణల్లో ఓటమి కారణంగానే భారత్ సింధు నదులపై డ్యామ్‌ల నిర్మాణానికి నడుం కట్టిందని అన్నారు. పహల్గాం దాడి తరువాత భారత్ పాక్‌కు బుద్ధి చెప్పేందుకు బహుళ అంచెల వ్యూహం ప్రయోగించింది. అటు- ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రమూకలను మట్టి కరిపించడంతో పాటు సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందాన్ని కూడా నిలుపుదల చేసింది. ఇరు దేశాల మధ్య స్నేహసంబంధాల ఆధారంగా ఒప్పందం కుదుర్చుకున్న విషయాన్ని అప్పట్లో భారత్ పేర్కొంది. తమపై పాక్ అకారణంగా విషం చిమ్ముతున్న నేపథ్యంలో ఒప్పందాన్ని కొనసాగించలేమని స్పష్టం చేసింది. ఈ క్రమంలో పాక్ నేతల తీరుపై మిథున్ చక్రవర్తి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

# అమెరికా-చైనా మధ్య ట్రేడ్ డీల్‌కు
# మరో 90 రోజులు విరామం

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

రష్యా చమురు కొనుగోలును కారణంగా చూపి భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారీస్థాయిలో ప్రతీకార సుంకాలు విధించిన విషయం తెలిసిందే. న్యూఢిల్లీపై ఏకంగా 50 శాతం సుంకాలు విధించారు.ప్రస్తుతం 25 శాతం టారిఫ్ అమల్లోకి వచ్చింది. ఆగస్టు 27 నుంచి మిగతా 25 శాతం టారిఫ్ అమలులోకి రానుంది. అయితే, రష్యా చమురు కొనుగోలు చేస్తున్న చైనా విషయంలో మాత్రం ట్రంప్ భిన్నవైఖరితో ముందుకెళ్తున్నారు. డ్రాగన్‌పై ఎలాంటి టారిఫ్‌లు బాదడం లేదు. తొలుత చైనాపై భారీగా టారిఫ్‌ల బాంబ్ పేల్చిన ట్రంప్.. ఆ తర్వాత వెనక్కి తగ్గారు. ఇప్పుడు చైనాతో వాణిజ్య ఒప్పందానికి మరో 90 రోజుల విరామం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. వాణిజ్య ఒప్పందం చర్చల గడువును పొడిగించినట్లు చైనా కూడా తన అధికారిక మీడియాలో పేర్కొంది. రెండు దేశాలూ ఇటీవలే పోటాపోటీగా సుంకాలు



విధించుకున్న విషయం తెలిసిందే. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై 145 శాతం టారిఫ్‌లు విధించనున్నట్లు ట్రంప్ ఈ ఏడాది ఏప్రిల్‌లో ప్రకటించారు. ఇక చైనా సైతం అమెరికాపై 125 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, ఈ ఏడాది మేలో అమెరికా, చైనా మధ్య కీలక ట్రేడ్ డీల్ కుదిరింది. ఇరుదేశాలు సుంకాలను భారీగా తగ్గించేందుకు ఓ అంగీకారానికి వచ్చాయి. ఈ ఒప్పందం ప్రకారం.. అమెరికా దిగుమతులపై చైనా సుంకాలను 125 నుంచి 10 శాతానికి తగ్గించింది. మరోవైపు చైనా దిగుమతులపై అమెరికా సుంకాలను 145 నుంచి 30 శాతానికి తగ్గించింది. ఈ తగ్గింపు 90 రోజులు మాత్రమే అమల్లో ఉండేలా ఇరు దేశాలూ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఆ ఒప్పందం మంగళవారం అర్ధరాత్రితో ముగియనుంది. దీంతో ట్రంప్ తాజాగా డ్రాగన్‌తో వాణిజ్య ఒప్పందానికి మరో 90 రోజుల విరామం ఇస్తూ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న చైనాపై ప్రతీకార సుంకాలు విధించాలా? వద్దా? అనే అంశంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్? పేర్కొన్నారు. ఎందుకంటే, రష్యా నుంచి చమురు కొనుగోలు విషయంతో సంబంధం లేని, అనేక అంశాలు అమెరికా-చైనా సంబంధాలను ప్రభావితం చేస్తాయని ఆయన అన్నారు.


# ఓట్ల చోరీపై ఇండియా ఫోరం వినూత్న నిరసన



**న్యూఢిల్లీ-ప్రజా స్వేచ్ఛ**

'ఓట్ల చోరీ'పై పార్లమెంట్‌లో ఇండియా ఫోరం మంగళవారం వినూత్నంగా నిరసన తెలిపింది. మహిళా ఓటరు మింతా దేవి ముఖం ముద్రించి ఉన్న టీషర్ట్స్ ధరించి నిరసనలో పాల్గంది. టీషర్ట్ వెనుక భాగంలో 124 నాటౌట్ అని రాసి ఉంది. ప్రియాంకగాంధీ, గౌరవ్ గొగోయ్, వామపక్షాలు సహా డిఎంకె, తృణమూల్ కాంగ్రెస్, ఎన్‌సిపి (ఎస్‌పి), శివసేన ఉద్ధవ్ వర్గానికి చెందిన పలువురు ఎంపిలు ఈ టీషర్ట్స్ ధరించి నిరసన తెలిపారు. బీహార్‌లో దారుంధ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మింతా దేవి వయస్సు ఓట్ల జాబితాలో 124 సంవత్సరాలుగా పేర్కొన్న సంగతి తెలిసిందే. ఆగస్ట్ 7న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మీడియా సమావేశంలో ఆమె పేరు సహా ఓటర్ల జాబితా ప్రకారం 100 సంవత్సరాల కన్నా ఎక్కువ వయస్సు ఉన్న ఇద్దరు మహిళల పేర్లను వెల్లడించారు. అయితే గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రకారం జీవించి ఉన్న అతి పెద్ద వయస్కురాలు యుకెకి చెందిన ఎథెల్ కాటర్‌హామ్ (115) అని కాంగ్రెస్ స్పష్టం చేసింది. మింతా దేవి మొదటిసారి ఓటరుగా నమోదు చేసుకున్నారని కాంగ్రెస్ సభ్యులు మాణికం ఠాగూర్ తెలిపారు. ఆమె వయస్సు 124 సంవత్సరాలుగా పేర్కొన్నారని, ఇటువంటి మోసాలపై చర్చ జరపాలని కోరుకుంటున్నామని అన్నారు. ఎన్నికల సంఘం (ఇసి) బిజెపికి అనుకూలంగా మారడంతో ఓటర్ల జాబితా పూర్తిగా ఇటువంటి మోసాలతో నిండి ఉందని మండిపడ్డారు. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కి వ్యతిరేకంగా గత 15రోజులుగా ఇండియా ఫోరం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపడుతోంది.

# ఆగివున్న విమానాన్ని ఢీకొట్టిన మరో విమానం



**వాషింగ్టన్ -ప్రజా స్వేచ్ఛ**

మోంటానా విమానాశ్రయంలో ఒక విమానం మరో విమానాన్ని ఢ కొట్టడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు. నలుగురు వ్యక్తులతో ప్రయాణిస్తున్న సింగిల్ ఇంజిన్ విమానం సోమవారం మధ్యాహ్నం 2.00 గంటల సమయంలో కాలిస్పెల్ సిటీ విమానాశ్రయంలో ల్యాండ్ అయ్యేందుకు యత్నిస్తోంది. పైలెట్ విమానంపై నియంత్రణ కోల్పోవడంతో రన్‌వేపైకి దూసుకువెళ్లి, ఆగి వున్న పలు విమానాలను ఢీ కొట్టినట్లు కాలిస్పెల్ పోలీస్ చీఫ్ జోర్డాన్ వెనెజియో పేర్కొన్నారు. దీంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయని, ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుందని అన్నారు. నలుగురు ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడినట్లు కాలిస్పెల్ పోలీస్ చీఫ్ జోర్డాన్ వెనెజియో తెలిపారు. ప్రమాదానికి కారణమైన టిబిఎం 700 టర్బోప్రాప్ వాషింగ్టన్‌లోని పుల్‌మాన్ నుండి బయలుదేరిందని జాతీయ రవాణా భద్రతా బోర్డ్ తెలిపింది.


# ఎన్నికల సంఘం తనపని తాను సరిగా చేయడం లేదు



**న్యూఢిల్లీ --ప్రజా స్వేచ్ఛ**

కేంద్ర ఎన్నికల సంఘం తనపని తాను సక్రమంగా చేయడం లేదని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరు భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసేలా ఉందని ఆయన అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.ఒక మనిషి, ఒక ఓటు అనేది రాజ్యాంగానికి భూమిక అని రాహుల్‌గాంధీ అన్నారు. ఒకరికి ఒక ఓటు అనే అంశాన్ని ఈసీ తుంగలో తొక్కిందని విమర్శించారు. ఈసీ తీరుతో రాజ్యాంగానికి విఘాతమని, తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని చెప్పారు. ఒకరికి ఒక ఓటే ఉండేలా చూసే బాధ్యత ఎన్నికల సంఘానిదని, కానీ ఎన్నికల సంఘం తన బాధ్యతను సక్రమంగా నెరవేర్చడం లేదని ఆరోపించారు. దుష్టశక్తుల బారినుంచి తాము రాజ్యాంగాన్ని కాపాడుతూ వస్తున్నామని, ఇక ముందు కూడా రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటామని రాహుల్‌గాంధీ చెప్పారు. ఎన్నికల సంఘం అవకతవకలకు పాల్పడుతున్న తీరుపై గతంలో తమ దగ్గర రుజువులు లేవని, ఇప్పుడు రుజువులు ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణలో వెనకడుగు వేసే సమస్యే లేదని వ్యాఖ్యానించారు.

# పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఇసికి లేదు : పిటిషనర్లు



**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం ఎన్నికల సంఘం(ఇసి)కి లేదని పిటిషనర్లు వాదించారు. అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు ఎన్నికల సంఘం (ఇసి) చేపడుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా పిటిషనర్లు ఎస్ఐఆర్ రాజ్యాంగ ప్రాతిపదికను ప్రశ్నించారు. పౌరసత్వాన్ని నిరూపించేందుకు ఆధార్, ఓటర్ కార్డ్ మినహా డిమాండ్ చేసిన ఇతర పత్రాలపై నిర్ణయం తీసుకునే అధికారం ఇసికి లేదని వాదించారు. పౌరసత్వం భారత ప్రభుత్వానికి ముఖ్యంగా కేంద్ర హెూంశాఖ అధికార పరిధి కిందకు వస్తుందని వాదించారు. పౌరసత్వాన్ని నిర్ణయించడానికి ఆధార్ సరిపోదని ఇసి చెబుతోందని, కానీ పౌరసత్వాన్ని నిర్ణయించే అధికారం వారికి లేదని, ఓటర్ల గుర్తింపును మాత్రమే నిర్ధారించాల్సి వుందని కోర్టు పేర్కొంది.

# జమిలి ఎన్నికలపై పార్లమెంటరీ ప్యానెల్ గడువు పొడిగింపు

**న్యూఢిల్లీ -ప్రజా స్వేచ్ఛ**

జమిలీ ఎన్నికలపై పార్లమెంటరీ ప్యానెల్ నివేదిక గడువును శీతాకాల సమావేశాల చివరి వారం వరకు పొడిగించింది. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకే సారి నిర్వహించే విధానాన్ని అమలు చేసే రెండు బిల్లులను పార్లమెంటరీ ప్యానెల్ పరిశీలిస్తోన్న సంగతి తెలిసిందే. జాయింట్ కమిటీ ఆఫ్ పార్లమెంట్ (జెపిసి) చైర్మన్ పి.పి.చౌదరి ప్రతిపాదించిన తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. ఈ తీర్మానం ప్రకారం.. 2025 శీతాకాల సమావేశాల చివరి వారం మొదటిరోజు వరకు ప్యానెల్ తన నివేదికను సమర్పించడానికి గడువు ఇచ్చింది. రాజ్యాంగం (129వ సవరణ) బిల్లు, 2024 లోక్‌సభ, అన్ని రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు (జమిలీ) నిర్వహించడానికి రాజ్యాంగాన్ని సవరించేందుకు యత్నిస్తోంది. ఏకకాల ఎన్నికల్లో భాగంగా కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించే మరో బిల్లును కూడా సవరిస్తోంది. జమిలీ ఎన్నికలకు దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేక వ్యక్తమైంది.

# ఉద్యోగులకు సెలవులు రద్దు

(మొదటి తరువాయి)

మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ముందస్తు చర్యలపై సీఎం రేవంత్ దిశానిర్దేశం చేశారు. భారీ వర్షాలపై 72 గంటలు అప్రమత్తంగా ఉండాలని ఇంచార్జి మంత్రులు, అధికారులకు సూచించిన సీఎం.. రానున్న మూడు రోజులు అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌తో పాటు వరద ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అకస్మిక వరదలు సంభవించినపుడు ఎయిర్ లిఫ్టింగ్ చేసేందుకు అవసరమైన హెలికాప్టర్స్ ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్ కు సంబంధించి అత్యవసర సమయాల్లో ఉపయోగించుకునేందుకు వీలుగా మొబైల్ ట్రాన్స్‌ఫర్స్ అందుబాటు లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ లో వరదలపై హైడ్రా అప్రమత్తంగా వ్యవహరించాలని చెప్పారు. 24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అత్యవసర సమయాల్లో ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని చెప్పారు. స్కూల్స్, కాలేజీలు, ఐటీ- సెక్టార్ ఉద్యోగులకు సంబంధించి సంబంధిత శాఖల అధికారులు తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. భారీ వర్షాల సమయంలో బయటకు రాకుండా ఉండేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. వర్షాలు, వరదలపై మీడియా ద్వారా సమాచారం చేరవేయాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సిబ్బందిని అప్రమత్తం చేయాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు ఉన్న జిల్లాలకు ముందే సిబ్బందిని తరలించాలని అన్నారు.ఆయా జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమించాలని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అన్ని శాఖల ఉద్యోగుల సెలవులు రద్దు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించేందుకు హెల్ప్‌లైన్ నంబర్లు ఏర్పాటు- చేయాలని రేవంత్ అన్నారు. వైద్యులు అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలని తెలిపారు. హైదరాబాద్‌లో వరద ప్రభావిత ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా చూడాలని స్పష్టం చేశారు. కంట్రోల్ రూమ్ ద్వారా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు. భారీ వర్షాలు, రెడ్ అలర్ట్ ఉన్న జిల్లాల్లో సీనియర్ అధికారులను నియమించాలని అన్నారు.

### మూగజీవాలైన కుక్కలు
## పెద్ద సమస్య కాదు..

(మొదటి తరువాయి)

తీసుకోవాలి' అని సూచించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. వీధి కుక్కలు కనిపించకూడదు వీధి కుక్కల కాటు వల్ల రేబీస్ వ్యాధి వ్యాప్తి చెందుతోందని, ముఖ్యంగా పిల్లలు దీనికి గురవుతుండడంతో పరిస్థితి చాలా దయనీయంగా ఉందని సుప్రీంకోర్టు పేర్కొంది. వెంటనే వీధి కుక్కల కోసం షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోర్టు ఆదేశించింది. దాదాపు 5,000 వీధి కుక్కల కోసం 6 నుంచి 8 వారాలలో షెల్టర్లు ఏర్పాటు చేయాలని అధికారులకు సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. తమ ఆదేశాలకు అవరోధాలు కల్పించడానికి వ్యక్తులు కాని, సంస్థలు కాని ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జస్టిస్ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌తో కూడిన ధర్మాసనం హెచ్చరించింది. అవసరమైతే కోర్టు ధిక్కరణ ప్రక్రియ చేపడతామని కూడా ధర్మాసనం హెచ్చరించింది. వీధి కుక్కలను పట్టుకోవడానికి వచ్చే సిబ్బందిని ఎవరైనా అడ్డుకుంటే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపింది.

## మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి..?

(మొదటి తరువాయి)

అన్నదమ్ములం ఉన్నామని. ఒడ్డు దాటే వరకు ఓడ మల్లయ్య ఒడ్డు దాటాక బోడి మల్లయ్య అన్న చందంగా ఉందని కాంగ్రెస్ నాయకత్వంపై రాజగోపాల్ రెడ్డి నిప్పులు చెరిగారు.మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజగోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టే. నాకు అన్యాయం జరిగితే పర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పినా ఇప్పుడు కూడా చెప్తున్నా.. మీరు మాటిచ్చారు ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటివరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా ఆపొద్దు. ఇస్తామన్నమాట ఆలస్యమైంది సమీకరణాలు కుదరటం లేదు అంటున్నారు. ఎందుకు కుదరటం లేదు సమీకరణలు? ఎవరడ్డుకుంటున్నారు నాకు మంత్రి పదవి రాకుండా అని రాజగోపాల్ రెడ్డి నిలదీశారు. 9 మంది ఎమ్మెల్యేలు ఉన్న ఖమ్మం జిల్లాకి ముగ్గురు మంత్రులు ఉన్నారు. 11 మంది ఎమ్మెల్యేలు ఉన్న నల్గొండ జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండడం తప్పా. ఇద్దరం అన్నదమ్ముల్లో ఇద్దరం సమర్థులమే, ఇద్దరం గట్టి వాళ్లమే. ఇద్దరికీ మంత్రి పదవులు ఇస్తే తప్పేంటి. ఆలస్యమైనా సరే నేను ఓపిక పడుతున్న. ఈ ప్రాంతానికి అన్యాయం చేయొద్దు.. మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి. భువనగిరి పార్లమెంటు నుండి ఎంపీగా పని చేశాను. నల్గొండ జిల్లాకు ఎమ్మెల్సీగా పని చేశాను. నల్గొండ జిల్లాలో ఉన్న నియోజకవర్గాలలో మునుగోడు నియోజకవర్గం వెనుకబడి ఉంది. ప్రభుత్వ దవాఖానక పోతే పేదోడికి న్యాయం జరగాలి, ప్రైవేటు ఆసుపత్రులు ప్రైవేటు పాఠశాలలు పేదవాడి రక్తం తాగుతున్నాయి. పేదవాళ్లకు అండగా ఉండాలని నేను కష్టపడుతున్న. ఆ భగవంతుడు ఏ పదవి ఇచ్చినా మునుగోడు ప్రజల కోసమే కానీ నా కోసం కాదు అని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

(మొదటి తరువాయి)


మీడియాకు వెల్లడించారు. సృష్టి కేసును సీసీఎస్ సిట్‌కి బదిలీ చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 25 మంది నిందితులను అరెస్ట్ చేశామని వెల్లడించారు. సృష్టి కేసులో 8 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశామని వివరించారు. ఓ కేసులో సృష్టి యాజమాన్యం బాధితులకు చనిపోయిన బిడ్డను చూపించారని చెప్పుకొచ్చారు. మరో కేసులో రూ.15 లక్షలు ఎక్కువగా ఇవ్వాలని సృష్టి యాజమాన్యం డిమాండ్ చేసిందని తెలిపారు డీసీపీ రష్మీ పెరుమాళ్. విశాఖపట్నంలో కూడా సరోగసీ పేరుతో మోసం చేశారని డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు. బాధితులకు ఇచ్చిన బేబీ గర్ల్‌కి డీఎన్ఏ టెస్ట్ చేసి సరి పోల్చినప్పుడు ఈ వ్యవహారం బయట పడిందని వెల్లడించారు. ఈ కేసులో చాలామంది డాక్టర్ల ప్రమేయం ఉందని తెలిపారు. విశాఖపట్నంలోని డాక్టర్లు విద్యులత, రవిను అరెస్ట్ చేశామని పేర్కొన్నారు. వైజాగ్‌కి చెందిన డాక్టర్ విద్యులతతో పాటు- డాక్టర్ రవి, డాక్టర్ ఉషను అరెస్ట్ చేశామని వివరించారు. సికింద్రాబాద్‌లో ఉన్న హాస్పిటల్‌ను కేవలం కన్సల్టెన్సీగా మాత్రమే వాడుకున్నారని గుర్తుచేశారు. ఇక్కడ పేరుతో శాంపిల్స్ తీసుకుంటున్నారని చెప్పారు. మిగతా సరోగసీ ప్రాసెస్ అంతా వైజాగ్‌లో చేస్తున్నారని తెలిపారు. ఈ కేసులో ఇప్పటివరకు 25 మందిని అరెస్ట్ చేశామని వెల్లడించారు డీసీపీ రష్మీ పెరుమాళ్. వీరిలో చాలామంది మహిళలు ఉన్నారని... మహిళా నిందితుల్లో చాలామంది అండాలు అమ్ముకున్న వారు ఉన్నారని, సరోగసీ తల్లులుగా నటించిన వాళ్లు ఉన్నారని తెలిపారు. ఎవరైనా దంపతులు సరోగసీ కోసం అప్రోచ్ అవగానే.. వాళ్లకు కొన్నిరోజుల తర్వాత ఒక ఫేక్ అల్ట్రా స్కాన్ రిపోర్ట్ పంపుతారని చెప్పుకొచ్చారు. సరోగసీ పద్ధతిలో మీకు పుట్టబోయే పాప స్కానింగ్ రిపోర్ట్ అని చెబుతారని అన్నారు. అదే సమయంలో డాక్టర్ నమ్రత ఏజెంట్లు- ఓ గర్భిణిని వెతికి పెడతారని తెలిపారు. 9 నెలల తర్వాత వైజాగ్‌లో డెలివరీ చేసి.. ఆ శిశువును సరోగసీ ద్వారా పుట్టిన పాప అని చెప్పి దంపతులకు అప్పగిస్తారని నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.

## గెలుపు కోసం బిఆర్ఎస్, బీజేపీల వ్యూహాలు

(మొదటి తరువాయి)

పెత్తనం కూడా ఎక్కువగా కనిపిస్తోంది. సొంతంగా సమీక్షలు, పాదయాత్రలు చేస్తూ ఆమె పార్టీలో రాజకీయేతర శక్తిగా మారుతున్నారు. జూబ్లీహిల్స ఉప ఎన్నికలో గెవడంతో పాటు, బిసి రిజర్వేషన్లకు అనుగుణంగా స్థానిక ఎన్నికలు నిర్వహించడం ద్వారా పార్టీలో బలిమి చాటుకోవడం ద్వారా సిఎం రేవంత్ తన స్థానాన్ని పదిలం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ ఎన్నిక కాంగ్రెస్ నేతలకన్నా సిఎం రేవంత్‌కు జీవన్మరణ సమస్యగా మారింది. ఇక్కడ ఉనికిని చాటితేనే రేవంత్ నాయకత్వానికి సవాల్ ఉండదు. ఇప్పటికే రేవంత్‌పై ముప్పేట దాడి చేస్తున్న కాంగ్రెస్ నేతలు ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓడిపోతే బంతాట ఆడు కుంటారు. అలాగే పదిమంది ఎమ్మెల్యలే వ్యవహారంలో తేడావచ్చి ఉప ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి మైనస్ కాగలదు. అందుకే సాధారణ ఎన్నికల కన్నా, ఉప ఎన్నికలు, స్థానిక ఎన్నికలు సవాల్‌గా మార నున్నాయి. బిసి రిజర్వేషన్లు ప్రకటించి, కేంద్రానిదే తప్పంటూ బట్టకాల్చి మీదవేసే ప్రయత్నాలు కూడా ఫలించవని తెలుసుకోవాలి. బిజెపి ఈ విషయంలో రేవంత్‌ను చెండాడేందుకు ఇప్పటికే రకరకాలుగా విమర్శలు చేస్తోంది. రిజర్వేషన్ల గండం ఎలా గట్టెక్కుతారన్నది కూడా ఇక్కడ ముఖ్యమే. చావోరేవో తేల్చుకునేందుకు రేవంత్ రెడ్డి సిద్ధం కావాల్సిన తరుణమిది. రానున్న ఎన్నికలో ఎక్కడ ఓటమిపాలైనా రేవంత్‌రెడ్డి ప్రతిష్ఠకే భంగం వాటిల్లే ప్రమాదం ఉంది. జూబ్లీహిల్స్‌కు సంబంధించి ఓ వైపు అభ్యర్థి ఎంపికకు కసరత్తు చేస్తూనే మరోవైపు కాంగ్రెస్‌కు తిరుగులేదన్న సంకేతాలు పంపేందుకు రేవంత్ ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. ఇకపోతే జూబ్లీహిల్స్ రాజకీయం క్షేత్రస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ఉప ఎన్నికల పోరును కార్యక్షేత్రంలోనే తేల్చుకునేందుకు సమాయత్తమవుతున్నాయి. విపక్ష బిఆర్ఎస్ కూడా ఈ ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో ఇప్పుడు ఎన్నిక అనివార్యమయ్యింది. అందువల్ల బిఆర్ఎస్ ఈ స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని పోరాడబోతున్నది. కాంగ్రెస్ వైఫల్యాలనే ఎక్కువగా ప్రచారానికి ఉపయోగించుకోనుంది. ఇక్కడ గెలవడం ద్వారా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన్న చందంగా కార్యాచరణ సిద్దం చేసుకుంటోంది. ఇక్కడ విజయం సాధించి తెలంగాణలో ఇక బిజెపి, కాంగ్రెస్‌లకు స్థానం లేదని నిరూపించాలన్న పట్టుదలతో బిఆర్ఎస్ ఉంది. మరోవైపు ఈ ఉపఎన్నికకు అన్ని రాజకీయ పార్టీలు సమాయత్త మవుతున్నాయి. ఇప్పటికే ప్రధాన పార్టీలు వ్యూహరచన లో తలమునకలై ఉన్నాయి. ఎలాగైనా సరే సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలన్న పట్టుదలతో బిఆర్ఎస్, ఈ ఎన్నికల్లో గెలిచి సత్తా చాటాలని భాజపా భావిస్తోంది. మరోవైపు అధికార కాంగ్రెస్ పట్టు సాధించేందుకు పావులు కదుపుతోంది. బిఆర్ఎస్, కాంగ్రెస్ తమ అభ్యర్థులు ఎవరన్నది బహుశా ఎన్నికల ప్రకటన వచ్చే వరకు నానబెట్టడం

## నీళ్లు ఇవ్వకుంటే యుద్ధమే..



(మొదటి తరువాయి)

యుద్ధం చేయడం తప్ప పాకిస్థాన్‌కు మరో అవకాశం లేదని భుట్టో పేర్కొన్నారు. ఇండియా ఇప్పటికే తమకు తీవ్రమైన నష్టం చేసిందని, పాకిస్థానీలందరూ ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని మాజీ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో పిలుపునిచ్చారు.సింధ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మోదీ నేతృత్వంలోని భారత ప్రభుత్వ చర్యలు పాకిస్థాన్‌కు నష్టాన్ని మిగిల్చాయని, ప్రజలందరూ ఐక్యంగా ప్రధాని మోదీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలని అన్నారు. పాకిస్థానీ ప్రజలను రెచ్చగొట్టిన భుట్టో.. ఆరు నదులను తీసుకువచ్చేందుకు పాకిస్థానీలు శక్తివంతంగా ఉన్నట్లు చెప్పారు. ఒకవేళ ఇండియా ఇదే వైఖరితో కొనసాగితే, అప్పుడు తమకు దారులు లేవని, జాతి ప్రయోజనాలను కాపాడుకునేందుకు యుద్ధమే శరణ్యం అవుతుందని భుట్టో అన్నారు. మేం ఏమీ యుద్ధం ప్రారంభించడం లేదని, కానీ ఒకవేళ సింధూర్ లాంటి దాడి చేయాలనుకుంటే, పాకిస్థాన్‌లోని ప్రతి ప్రావిన్సుకు చెందిన ప్రజలు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు.ఆ యుద్ధంలో ఇండియా ఓడిపోతుందని, తామేమీ వెనక్కి తగ్గబోమని భుట్టో తెలిపారు.

### బంగారం దిగుమతులపై
## సుంకాలు ఉండవు..

(మొదటి తరువాయి)

(2.8 కిలోల) బంగారు కడ్డీలు సుంకాల పరిధిలోకి వస్తాయని అమెరికా కస్టమ్స్ అధికార వర్గాలు ఇటీవలే పేర్కొన్న విషయం తెలిసిందే. ఈమేరకు జులై 31న ఓ ప్రకటన విడుదల చేశారు. అదే సమయంలో గోల్డ్ బార్‌లపై సుంకాల విధింపుపై ట్రంప్ క్లారిటీ ఇస్తూ త్వరలోనే ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌ను జారీ చేస్తారని వైట్‌హౌస్ అధికార వర్గాలు వెల్లడించాయి. దీంతో ఈ విషయంలో గందరగోళం నెలకొంది. ఇదే సమయంలో పసిడి ధరలు కూడా అమాంతం పెరిగాయి. దీంతో ట్రంప్ తాజాగా క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు బంగారంపై సుంకాలు విధించబోమంటూ ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు. 'బంగారంపై సుంకాలు ఉండవు' అని రాసుకొచ్చారు.

## బీఆర్ఎస్ కదనభేరీ సభ మరోమారు వాయిదా

(మొదటి తరువాయి)

వేసినట్లు- ఆయన తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నాయని.. అందులో భాగంగా ఆగస్ట 14, 15, 16, 17 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఇప్పటికే సూచించిందని వివరించారు. ఈ క్రమంలో ఈ కదన భేరి సభను వాయిదా వేసినట్లు- తెలిపారు. అయితే వాతావరణం అనుకూలించిన తర్వాత ఈ సభను నిర్వహించాలని పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుందని పేర్కొన్నారు. సభను మళ్లీ ఎప్పుడు నిర్వహించనున్నది మరికొద్ది రోజుల్లో నిర్ణయించి.. ప్రకటిస్తామని గంగుల కమలాకర్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని పార్టీ నేతలు, కార్యకర్తలు గమనించాలని సూచించారు. తొలుత ఆగస్ట 8వ తేదీన కరీంనగర్ వేదికగా ఈ కదన భేరీ సభ నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంనిర్ణయించింది. కానీ ఎందుకో.. ఈ సభను ఆగస్ట 14వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రకటించింది. కానీ భారీ వర్షాల నేపథ్యంలో ఈ సభను మరోసారి వాయిదా వేశారు. ఈ సభ ఏర్పాటుపై వాయిదాల పర్వం కొనసాగడానికి వెనుక ఉన్న కారణాలు ఏమై ఉంటాయనే ఒక చర్చ అయితే రాజకీయ వర్గాల్లో బలంగా సాగుతోంది. అయితే వర్షాల కారణంగానే బీసీ కదన భేరి సభను వాయిదా వేస్తున్నట్లు- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రకటించారు. ప్రస్తుతం సభ నిర్వహణకు అన్నీ ఏర్పాట్లు- జరుగుతున్నాయని, అయితే.. వాతావారణ శాఖ చెప్పిన అంశాలను పరిగనణలోకి తీసుకొని వాయిదా వేస్తున్నట్లుగా పేర్కొన్నారు. భేరి ఎప్పుడు నిర్వహించే విషయాన్ని.. తదుపరి ప్రకటిస్తామని, బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ఈ విషయాన్ని గమనించాలని ఆ ప్రకటనలో కోరారు.

## పాక్ ఆర్మీ చీఫ్‌కు ట్రంప్ బిగ్ గిఫ్ట్..

(మొదటి తరువాయి)

ఇటీవలే కాలంలో బీఎల్ఏకు చెందిన మజీద్ బ్రిగేడ్ పాక్‌లోని పలు ప్రాంతాల్లో వరుస దాడులకు పాల్పడుతున్న విషయం తెలిసిందే. పాక్ సైన్యమే లక్ష్యంగా ఆత్మాహుతి దాడులు నిర్వహిస్తోంది. 2024లో కరాచీ ఎయిర్‌పోర్ట్, గ్వాదర్ పోర్ట్ అథారిటీపై బీఎల్ఏ దాడులు చేపట్టింది. ఇక ఈ ఏడాది అంటే 2025లో జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ చేసి దాదాపు 300 మంది ప్యాసింజర్లను బందీలుగా చేసుకుంది. పాక్ ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి వారిని విడిపించింది. ఈ రైలు హైజాక్ ఘటనలో 31 మంది పౌరులు, పాక్ సైనికులు చనిపోయారు. ఇలా వరుస దాడులతో బలూచ్ ఆర్మీని ఉగ్రసంస్థగా గుర్తించాలని పాక్ కోరుతూ వస్తోంది. అయితే, ప్రస్తుతం అధిక టారిఫ్‌ల నేపథ్యంలో భారత్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. ఇదే సమయంలో పాక్‌తో అగ్రరాజ్యం బంధం బలపడుతోంది. ఇప్పటికే దాయాదితో వ్యాపారం చేసేందుకు అమెరికా ఒప్పందం కూడా చేసుకుంది. ఇదే సమయంలో పాక్ ఆర్మీ చీఫ్ అసిం మునీర్ సైతం రెండు నెలల్లో రెండోసారి యూఎస్ పర్యటనకు వెళ్లారు. ఆయన పర్యటన కొనసాగుతున్న వేళ అమెరికా నుంచి ఈ ప్రకటన వెలువడటం గమనార్హం.

### బండి సంజయ్‌కు కేటీఆర్
## లీగల్ నోటీస్ జారీ


(మొదటి తరువాయి)



ఆరోపణలపై కేటీఆర్ ఈ నోటీసులను పంపించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలు నిరాధారమైనవని, దురుద్దేశ పూరితమైనవని కేటీఆర్ తరపు న్యాయవాదులు నోటీసులో తెలిపారు. బండి సంజయ్ తన హోదాను దుర్వినియోగం చేస్తూ, ప్రజల్లో తన ప్రతిష్టను దిగజార్చడానికి ప్రయత్నిస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. కేవలం రాజకీయంగా వార్తల్లో నిలిచేందుకు అడ్డగోలుగా ప్రాపగండ చేస్తున్న బండి సంజయ్ పదేపదే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. బండి సంజయ్ ఆరోపణలతో తన ప్రతిష్టకు భంగం కలిగిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు-తో పాటు- ఆ తర్వాత మంత్రిగా తాను అనేక రంగాల్లో అద్భుతమైన సేవలు అందించానని చెప్పుకొచ్చారు. అయితే బండి సంజయ్ పదేపదే చేస్తున్న వ్యాఖ్యలతో తన క్లయింట్ కేటీఆర్ పరువుకి భంగం కలుగుతుందని నోటీసులో న్యాయవాదులు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో బండి సంజయ్ చేసిన ఏ వ్యాఖ్యలకు కూడా ఎలాంటి సాక్ష్యాధారాలు లేవని, ఒక పార్లమెంటు- సభ్యుడుగా, కేంద్ర మంత్రిగా బాధ్యత కలిగిన పదవుల్లో ఉండి మరొక శాసనసభ్యుడుపైన అసత్య పూరిత అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని లీగల్ నోటీ-సులో కేటీ-ఆర్ న్యాయవాదులు ప్రస్తావించారు. బండి సంజయ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారం లేదని, ఇవి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే చేశారని నోటీ-సులో వెల్లడించారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కేటీఆర్‌కు బేషరతుగా క్షమాపణ చెప్పాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. కేటీఆర్ అతని కుటుంబ సభ్యులపై భవిష్యత్తులో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా ఎలాంటి దురుద్దేశపూర్వక వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని నోటీ-సులో కోరారు. నోటీసులు అందిన ఏడు రోజుల్లోగా ఈ డిమాండ్లను పాటించని పక్షంలో, చట్టపరంగా సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఆరోపణలతో కలిగిన నష్టానికి బండి సంజయ్ బాధ్యత వహించాల్సి ఉంటుందని నోటీసులో కేటీఆర్ న్యాయవాదులు పేర్కొన్నారు.

## సంపాదకీయం

# వైద్యవిద్యలో నాణ్యతుందా?



'వైద్యోనారాయణోహరి' అన్నారు పెద్దలు. అంటే వైద్యులు దేవతలతో సమానమని. ప్రాణాలను కాపాడేది వైద్యులు. అలాంటివారికి ఇచ్చే శిక్షణ ఎలా ఉంటుందనేది ఈనాటి సమస్య. ఒక డాక్టర్‌ను తయారు చేసే విద్యాసంస్థలు లోపభూయిష్టంగా ఉంటే ఎక్కడ నుంచి పరిజ్ఞానం లభిస్తుందన్నది ప్రశ్న. "ప్రతి జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ" ఏర్పాటు చేయాలన్న తలంపుతో అప్పటి రాష్ట్రప్రభుత్వం రికార్డుస్థాయిలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేయడం మెచ్చుకోదగినదే. విడతల వారీగా 26 కొత్త కాలేజీలు ప్రారంభమైనాయి. అయితే, నిబంధనల ప్రకారం ఉండాల్సిన గదులు, హాస్టల్స్, అధ్యాపకులు, ల్యాబ్‌లు, ల్యాబోరేటరీలు, అనుబంధ ఆస్పత్రులు లేకపోతే నైపుణ్యత కలిగిన వైద్య విద్యా ర్థులు బయటకు ఎలా వస్తారు. అలా శిక్షణ సరిగాలేని వారు ప్రాణాలను ఎలా కాపాడతారు?

జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ) ఇటీవల ప్రభుత్వ, ప్రయివేటు కాలేజీల్లో తనిఖీలు నిర్వహించింది. చాలా ప్రయివేటు కాలేజీల్లో సగానికిపైగా అధ్యాపకులు లేరు. నిబంధనల ప్రకారం ఉండాల్సిన దానికంటే ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, రెసిడెంట్లు, ట్యూటర్లు, సిబ్బంది తక్కువగా ఉన్నారు. మౌలిక సదుపాయాలు ఘోరంగా ఉన్న కాలేజీలకు నోటీసులు జారీ చేసింది. ఇది ఆందోళన కలిగించే అంశం. మరి ప్రభుత్వ కాలేజీల్లోనూ ఇదే పరిస్థితి ఉంటే ఎలా? ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లోనూ చాలావరకు శాశ్వత భవనాలు లేవు. ఇరుకు గదుల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన వెంటిలేషన్ లేక అవస్థలు పడుతున్నారు. ఐదారు కాలేజీల్లో పరిస్థితులు తీవ్రంగా ఉన్నాయి. కాలేజీ ఒకచోట, హాస్టల్ వసతి మరోచోట ఇలా విద్యార్థులు నరకయాతన పడుతున్నారు. ఇవన్నీ ఎన్ఎంసీ బృందం తనిఖీల్లో బయటపడ్డాయి. ఈ సమస్యలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం కాదా?

ప్రస్తుతం పాత, కొత్త వాటితో కలుపుకుని రాష్ట్రంలో 35 ప్రభుత్వ వైద్య కళాశాలలు నడుస్తున్నాయి. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2022లో ఏడు, 2023లో తొమ్మిది, గతేడాది ఎనిమిది కొత్తగా ఏర్పడ్డాయి. దీనికి ప్రయివేటు మెడికల్ కాలేజీలు అదనం. ఒక మెడికల్ కాలేజీ కేవలం తరగతి గదులు, ల్యాబ్‌లు, భవనం మాత్రమే కాదు. పూర్తిస్థాయి మౌలిక వసతులు, అనుభవజ్ఞులైన బోధనా సిబ్బంది, ప్రధానంగా రోగులతో నిండిన అనుబంధ ఆసుపత్రి అవసరం. వాస్తవ పరిస్థితుల్లో అనేక కాలేజీలు పాక్షిక భవనాలతోనే ప్రారంభమై, ఇప్పటికీ కొన్ని చోట్ల తాత్కాలిక ప్రీఫ్యాబ్రికేటెడ్ షెడ్లలో తరగతులు సాగుతున్నాయి. ఫ్యాకల్టీ, పరికరాల కొరత, లైబ్రరీల్లో తగిన పుస్తకాలు లేకపోవడం, ప్రయోగశాలల్లో పాత పరికరాలే ఉండటం విద్యార్థుల ప్రాక్టికల్ శిక్షణను దెబ్బతీస్తున్నాయి. తాత్కాలిక భవనాలతో ఇబ్బందులు పడుతున్నామని, అధ్యాపకులు లేకపో వడం వల్ల శ్రద్ధ పెట్టలేకపోతున్నామని తనిఖీ బృందం ఎదుట సమస్యలను విద్యార్థులు ఏకరువు పెట్టారు. కాలేజీలను ఏర్పాటు చేసే సమయం లోనే తగిన జాగ్రత్తలు తీసుకుంటే ఈ పరిస్థితి ఉండేది కాదన్నది నిపుణులు అభిప్రాయం.

ఎన్ఎంసీ నిబంధనల ప్రకారం 150 సీట్లకు ఒక్కో కాలేజీలో 600 పడకలు ఉండాలి.116 మంది ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫె సర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 78 మంది రెసిడెంట్లు, సిబ్బంది, ఐదు పడకల గల ఐసీయూ, పుస్తకాలు, ల్యాబ్‌లు ఇలా చాలా నిభంధనలు ఉన్నాయి. వాటిని ప్రభుత్వాలు అమలు చేయాలి. అప్పుడే నిబంధనలు పాటించడం లేదని ప్రయివేటు మెడికల్ కాలేజీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవడానికి వీలవుతుంది. అలా చేయకుండా ఎక్కువ కాలేజీలను ఏర్పాటు చేశామని గత పాలకులు, నైపుణ్యం కలిగిన విద్యను అందించేందుకు కష్టపడుతున్నామని ప్రస్తుత పాలకులు చెప్పుకుంటే ఉపయోగం ఉండదు. కేంద్రప్రభుత్వం మెడికల్ విద్యకు తగిన ప్రోత్సాహం ఇవ్వడం లేదన్నది వాస్తవం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి సహకారం శూన్యమే. విభజన హామీలను పక్కన పెట్టేయడం, బీబీనగర్‌లోని ఎయిమ్స్‌ను పట్టించుకోకపోవడం, పైగా నిధులివ్వకుండా దేశంలో మెడికల్ విప్లవం వచ్చిందని గొప్పలు పోవడం మరీ విడ్డూరం. కేరళ వంటి కొన్ని రాష్ట్రాల అనుభవాలు చూస్తే ప్రతి దశలో మౌలిక వసతులను పటిష్టం చేస్తున్నది. కాలేజీలను అభివృద్ధి చేయడం వల్ల దీర్ఘకాలంలో మెరుగైన ఫలితాలు తీసుకొస్తుంది. అందుకే మన రాష్ట్రం, కేరళలాంటి రాష్ట్రాల అనుభవాలను పరిశీలించి వైద్య విద్యకు మెరుగులు దిద్దవచ్చు. అప్పుడే ప్రజలు ప్రాణాలు కాపాడే వైద్యులు తయారవుతారు.

# ఏనుగుల జనాభా అత్యధికంగా ఉన్న రాష్ట్రంగా కర్ణాటక..

### ఎన్ని ఏనుగులంటే..!



**న్యూఢిల్లీ,-ప్రజా స్వేచ్ఛ**
దేశంలోనే ఏనుగుల జనాభా అత్యధికంగా కలిగిన రాష్ట్రంగా కర్ణాటక తన స్థానాన్ని నిలబెట్టుకుంది. ఆ రాష్ట్రంలో అత్యధిక అటవీ ప్రాంతం కలిగిన చామరాజనగర్ జిల్లా ఏనుగుల సంరక్షణలో అగ్రస్థానంలో ఉంది. ఆగస్టు 12న ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా అటవీ అధికారులు ఏనుగుల జనాభాకు సంబంధించి కొత్త అంచనాలను వెల్లడించారు. భూమిపై నివసించే అతిపెద్ద క్షీరదమైన ఏనుగుల సంరక్షణలో చామరాజనగర్ జిల్లా పాత్రను అటవీ అధికారుల తాజా అంచనాలు పతాకస్థాయిలో నిలబెట్టాయి.రాష్ట్రంలో అతిపెద్ద అటవీ విస్తీర్ణం కలిగిన చామరాజనగర్ జిల్లాలో బందీపూర్, బిలిగిరి రంగనాథస్వామి ఆలయం అనే రెండు పులుల అభయారణ్యాలు ఉన్నాయి. అదేవిధంగా మలై మహాదేశ్వర్ వన్యప్రాణుల అభయారణ్యం, కావేరి వన్యప్రాణుల అభయారణ్యం అనే రెండు ప్రధాన వన్యప్రాణుల అభయారణ్యాలు ఉన్నాయి. జిల్లాలో ఉన్న అటవీ ప్రాంతం ఆ జిల్లాను పులులు, ఏనుగులకు సహజ స్వర్గధామంగా మార్చింది. 2023 ఏనుగుల జనాభా లెక్కల ప్రకారం.. కర్ణాటకలో మొత్తం 6,395 ఏనుగులు ఉన్నాయి. వాటిలో కేవలం చామరాజనగర్ జిల్లాలోనే 2,500 కంటే ఎక్కువ ఏనుగులు ఉన్నట్లు తేలింది. అందులో బందీపూర్ టైగర్ రిజర్వ్‌లో 1,116 ఏనుగులు, బీఆర్‌టీ టైగర్ రిజర్వ్‌లో 619 ఏనుగులుండగా.. మలై మహదేశ్వర వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంలో 706, కావేరి వన్యప్రాణుల సంరక్షణ కేంద్రంలో 236 ఏనుగులు ఉన్నాయి. గడిచిన రెండేళ్లలో కర్ణాటకలో ఏనుగుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అటవీ శాఖ వర్గాలు చెబుతున్నాయి. తాజా అంచనాల ప్రకారం.. బందీపూర్ ఏనుగుల జనాభా 1,500 కంటే ఎక్కువగా ఉంది. అయితే మహదేశ్వర, కావేరి, బీఆర్‌టీ కలిపి 1,800 ఏనుగులు ఉన్నట్లు విశ్వసిస్తున్నారు. 2025 ఏడాదికి సంబంధించిన ఏనుగుల జనాభా లెక్కల నివేదిక ఇంకా వెల్లడి కానప్పటికీ.. క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిశీలనలు రాష్ట్రవ్యాప్తంగా ఏనుగుల సంఖ్యలో ఆరోగ్యకరమైన పెరుగుదల ధోరణిని సూచిస్తున్నాయి. నిరంతర పరిరక్షణ ప్రయత్నాలు, స్థానిక సమాజాలతో బలమైన భాగస్వామ్యం కారణంగా ఏనుగుల జనాభా పెరిగిందని అధికారులు చెబుతున్నారు. మానవ-ఏనుగుల సంఘర్షణను తగ్గించడానికి చర్యలు.. అంటే సౌరశక్తితో పనిచేసే కంచెల ఏర్పాటు, ఏనుగులను జనావాసాల్లోకి రాకుండా కందకాల ఏర్పాటు, రైల్వే బారికేడ్ల నిర్మాణం లాంటివి ఏనుగులను, జనావాసాలను రక్షించడంలో కీలకపాత్ర పోషించాయని అంటున్నారు. ఈ చర్యలు ఏనుగులు జనావాసాల్లోకి చొరబడటాన్ని తగ్గించాయని, మందలు అటవీ కారిడార్లలో స్వేచ్ఛగా సంచరించడానికి వీలు కల్పించాయని అధికారులు చెబుతున్నారు.

# ధర్మస్థలిలో మృతదేహాల వెలికితీత..
## డ్రోన్ ఆధారిత జీపీఆర్ టెక్నాలజీతో గుర్తింపు



**ధర్మస్థలి--ప్రజా స్వేచ్ఛ**
దక్షిణ కన్నడలోని ధర్మస్థలి సమీపంలో సామూహికంగా వందల సంఖ్యలో అమ్మాయిల మృతదేహాలను పాతిపెట్టినట్లు ఓ మాజీ శానిటేషన్ వర్కర్ ఇచ్చిన సమాచారం మేరకు అక్కడ గత కొన్ని ర్జోల నుంచి తొవ్వకాలు జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా నేత్రావతి నది పరివాహక ప్రాంతంలో ఖనన ప్రదేశాలను వెలికితీస్తున్నారు. పాయింట్ నెంబర్ 13 వద్ద ఇవాళ గాలింపు చేపట్టారు. అయితే మృతదేహాలను గుర్తించేందుకు డ్రోన్ ఆధారిత జీపీఆర్ టెక్నాలజీ వాడుతున్నారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రేడార్‌తో బొందపెట్టిన కళేబరాలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. భారీ భద్రత మధ్య అక్కడ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఈ ఆపరేషన్ చేపడుతోంది.ఇప్పటికే ఈ కేసులో పలు ప్రదేశాలను తొవ్వారు. అయితే తొలిసారి జీపీఆర్ టెక్నాలజీతో ఆ ప్రాంతాన్ని సెర్చ్ చేస్తున్నారు. సంప్రదాయ జీపీఆర్ డివైస్‌లకు బదులుగా.. కొత్తగా వచ్చిన అత్యాధునిక సిస్టమ్‌ను వాడుతున్నారు. డ్రోన్ కింద యాంటీనా ఈ పరికరాలకు ఉంటుంది. గ్రౌండ్‌కు సమీపంగా ఆ డ్రోన్ వెళ్తుంది. భూమిలోకి సిగ్నల్ పంపిస్తుంది. అయితే సెన్సార్ల ద్వారా వస్తున్న డేటాను రికార్డు చేస్తారు. రేడార్లు ఇచ్చిన ఇన్ఫర్మేషన్‌తో 2డీ, 3డీ ఇమేజింగ్ చేస్తారు. నదీ ప్రాంతంలో భూమిలోపల ఉన్న ఎటువంటి వస్తువునైనా ఈ టెక్నాలజీతో గుర్తిస్తారు.పాయింట్ 13 ఇప్పుడు ఈ కేసులో కీలక ప్రదేశంగా మారింది. ఇక్కడ ఉన్న నేలతో పాటు సమీప ప్రాంతాలను కూడా జీపీఆర్ టెక్నాలజీతో గాలింపు చేపట్టనున్నారు. సిట్ అధికారులతో పాటు రెవన్యూ, పంచాయతీ సిబ్బంది ఈ ప్రాంతాన్ని క్లీన్ చేస్తున్నారు. సామూహిక ఖననం జరిగిన ప్రదేశం గురించి ఏదైనా సమాచారం దొరుకుతుందని భావిస్తున్నారు. సైట్ వద్ద సుమారు 50 మంది పోలీసుల్ని మోహరించారు. జీపీఆర్ డ్రోన్లతో చేపడుతున్న తనిఖీల వల్ల రాబోయే రోజుల్లో ఏదైనా కీలక సమాచారం వెల్లడి అయ్యే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు. ధర్మస్థలి ప్రాంతంలో 1995 నుంచి 2014 మధ్య.. వందల సంఖ్యలో అమ్మాయిలు, మహిళలను రేప్ చేసి హత్య చేశారని, వారిని సామూహికంగా పాతిపెట్టనట్లు ఓ శానిటేషన్ వర్కర్ జూన్ 3వ తేదీన ఫిర్యాదు చేశాడు. ధర్మస్థల ఆలయ బోర్డులో ఆ శానిటేషన్ వర్కర్ జీతం తీసుకున్నట్లు ఆధారాలు ఉన్నాయి. అనేక మంది అమ్మాయిల మిస్సింగ్ కేసులు అక్కడ రిపోర్టు అయ్యాయి. ఈ నేపథ్యంలో శానిటేషన్ వర్కర్ ఇచ్చిన సమాచారం ఆధారంగా నేత్రావతి నదీ తీరం వెంట సామూహిక ఖనన ప్రదేశాల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# 8 జిల్లాలకు రెడ్ అలర్ట్



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి



### -10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
### -వచ్చే మూడ్రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు

**హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ**
రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర కె.నాగరత్న హెచ్చరించారు. ఈ మేరకు బుధ, గురువారాలకు సంబంధించి హన్మకొండ, జనగాం, మహబూబాబాబాద్, వరంగల్, యాదాద్రి భువనగిరి, మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే సూచనలుండటంతో ఆ జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ములుగు, పెద్దపల్లి, సిద్దిపేట, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వానలు పడే అవకాశాలు బలంగా ఉన్నాయి. ఈ మేరకు ఆ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేశారు. మిగతా జిల్లాల్లోనూ అక్కడక్కడా భారీ వర్షాలు, ఎక్కువ ప్రాంతాల్లో మోస్తరు వానలు పడే అవకాశాలున్నాయి. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తూ ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడొచ్చు. మంగళవారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు రాష్ట్రంలో 200కిపైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. పెద్దపల్లి జిల్లా శ్రీరాంపూర్‌లో అత్యధికంగా 8 సెంటీమీటర్ల వాన పడింది. ములుగు జిల్లా మంగపేటలో 7.9 సెంటీమీటర్ల భారీ వర్షం పడింది.

# వర్షాలతో జాగ్రత్త

- వచ్చే 72 గంటలు అప్రమత్తంగా ఉండండి
- ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి సెలవులు రద్దు
- అవసరమైతే విద్యాలయాలకు సెలవులు
- ఐటీ ఉద్యోగులు వర్క్ ఫ్రమ్ హౌంకే ప్రాధాన్యత ఇవ్వాలి అన్నిశాఖలు సమన్వయంగా పనిచేయాలి: కలెక్టర్లతో వీడియా కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌ను ఆదేశించారు.



హైదరాబాద్ -ప్రజా స్వేచ్ఛ

"లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి. ఎక్కడ ఏం జరిగినా సమాచారం కంట్రోల్ రూంకు చేరేలా చూడాలి. ముంపు ప్రాంతాల్లో ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలి. ఎక్కడా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగడానికి వెళ్లేదు. సహాయక చర్యలకు అవసరమైన నిధులు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. విద్యుత్ శాఖ అధికారులు మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్లు, జనరేటర్లు సిద్ధంగా ఉంచుకోవాలి. డ్రైనేజ్ వ్యవస్థను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి. అత్యధిక వర్షాలు పడే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలి. గతంలో ఊహించని విధంగా ఖమ్మంలో 2 గంటల్లో 42 సెం.మీ వర్షం పడింది. అలాంటి పరిస్థితులు మళ్లీ తలెత్తితే, ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలి" అని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బంది సెలవులు రద్దు చేసి, 24 గంటలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల ఉన్నతాధికారుల్ని ఆదేశించారు. హైదరాబాద్‌లో నీరు ప్రమాద స్థాయికి చేరిన చోట్లకు ప్రజలు వెళ్లకుండా పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల నేపథ్యంలో మూడు కమిషనరేట్లలో ట్రాఫిక్ నియంత్రణకు లా అండ్ ఆర్డర్ పోలీసుల సహకారం తీసుకోవాలని చెప్పారు. వర్షాలు, వరదల పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఎఫ్ఎం రేడియోల్లో పబ్లిక్ అలర్ట్ ప్రసారం చేయాలని



తెలంగాణ న్యాయవాదుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు
తరిగొప్పుల మహేందర్ ప్రజాపతి రిటైర్ జడ్జి కాంగ్రెస్ నాయకుడు రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి

చెప్పారు. "24 గంటల్లో 2 సెంటిమీటర్ల వర్షాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణాలు నిర్మాణం అయ్యాయి. క్లౌడ్ బరస్ట్ సమయాల్లో పరిస్థితులను ఎదుర్కొనేలా సన్నద్ధం కావాలి. సాధ్యమైనంత వరకు రోడ్లపై ట్రాఫిక్ తక్కువగా ఉండేలా చూడాలి. అత్యవసర టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలి. మీడియా తప్పుడు వార్తలతో భయానక వాతావరణం సృష్టించే ప్రయత్నం చేయకుండా సమాచార శాఖ ఎప్పటికప్పుడు వారికి సరైన సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలి" అని ఆదేశించారు.

అధికారుల మధ్య నిరవధికంగా కమ్యూనికేషన్ ఉండేలా అత్యవసర గ్రూప్‌లను ఏర్పాటు చేసి జట్టుగా పరిస్థితులను ఎదుర్కోవాలని చెప్పారు. ఏదైనా జిల్లాలో అధిక వర్షపాత సూచనలు ఉంటే ఆయా ప్రాంతాలపై అవగాహన ఉన్న సీనియర్ అధికారులను అక్కడి పర్యవేక్షణకు ఉపయోగించాలని కోరారు. పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలకు హెల్ప్ లైన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేందుకు వీలుగా వైద్యులు, ఔషధాలు ఇతర ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని వైద్యారోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. పిడుగుపాట్లతో పశువులు, మేకలు, గొర్రెలు చనిపోయినప్పుడు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయించి బాధితులకు పరిహారం అందేలా చూడాలని పశుసంవర్ధక శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.

# రాహుల్ గాంధీ అరెస్ట్-అప్రజా స్వామీకం

టి.సాయిచరణ్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు

వనపర్తి. -ప్రజా స్వేచ్ఛ


పార్లమెంటు ఎన్నికలలో ఓట్ల చోరీతో, దొంగ ఓట్లతో బిజెపి పార్టీ అధికారాన్ని కైవసం చేసుకున్న విషయాన్ని పార్లమెంటు ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఇటీవల బట్టబయలు చేసి, ఎన్నికల సంఘాన్ని ఈ అవకాతకలపై సమాధానం చెప్పలేక రాహుల్ గాంధీ ని అరెస్టు చేయడం నీతిమలిన చర్య అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు తూడుకుర్తి సాయిచరణ్ రెడ్డి మండిపడ్డారు. ఈ సందర్భంగా టి.సాయిచరణ్ రెడ్డి మాట్లాడుతూ.. రాహుల్ గాంధీని అరెస్టు ఎందుకు చేయవలసి వచ్చిందో, సూటిగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సమాధానం చెప్పడం కోసం



ఎన్నికల సంఘం ముందుకు రాని పక్షంలో, రాహుల్ గాంధీ సమక్షంలో ప్రతిపక్ష పార్టీలన్నీ కలిసి, పార్లమెంట్ భవన్ నుండి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయానికి ర్యాలీగా వెళుతున్న సందర్భంగా రాహుల్ గాంధీ నీ అరెస్టు చేయడం, బిజెపి కేంద్రంలో అధికార దుర్వినియోగానికి పాల్గొనడం పాల్పడడం వారి దుర్బుద్ధికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా, ఎన్నికలు నిర్వహించాల్సిన ఎన్నికల సంఘం బిజెపి పార్టీకి తొత్తుగా మారి, ఎన్నికలను నియమాలను పక్కనపెట్టి ఓటర్ లిస్ట్ ను తప్పుదారి పట్టించిన, దొంగ ఓట్ల తో బిజెపి అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఇట్టి విషయాన్ని ప్రశ్నించిన కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, పార్లమెంట్ అది ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తో పాటు, ఇతర ప్రతిపక్ష ఎంపీలను అరెస్టు చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూడుకుర్తి.సాయిచరణ్ రెడ్డి అన్నారు.

# అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు నిలబెట్టాలనే లక్ష్యం

-కొరవడిన వసతుల కల్పన కోసం
ఆరోగ్యశాఖ మంత్రికి లేఖ వ్రాస్తా.
-సింగిరెడ్డి నిరంజన్ రెడ్డీ మాజీ మంత్రి





-ప్రజా స్వేచ్ఛ వనపర్తి జిల్లా ప్రతినిధి

క్రిటికల్ కేర్ సెంటర్(అత్యవసర వైద్య సేవలు)ను పరిశీలించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి. జిల్లా కేంద్రములో క్రిటికల్ కేర్ సెంటర్ (అత్యవసర వైద్య సేవల విభాగం) నిర్మాణం,ఆధునిక పరికరాలను మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, బి.ఆర్.ఎస్ శ్రేణులతో కలసి పరిశీలించారు.ఎక్విప్మెంట్లు గూర్చి ఏ.ఈ సాదిక్,కాంట్రాక్టర్ చంద్రమోహన్ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు.దాదాపు సమకురీనాయని వారు తెలిపారు.ఈ క్రిటికల్ కేర్ సెంటర్ లో 50 బెడ్సులో ఒకేసారి 50మందికి అత్యవసర వైద్య సేవలు అందుతాయి అని అదేవిధంగా 25 ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (%×.జ.ఖ%) బెడ్స్ తో వైద్యం అందిస్తారని నిరంజన్ రెడ్డి తెలిపారు.టి-దయాగ్నిటిక్ హబ్ ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించాలని 2 కోట్ల 40లక్షలతో సి.టి స్కాన్ ఏర్పాటు చేశామని, ఇందులో 135 పరీక్షలు నిర్వహించడానికి టి-దయాగ్నటిక్ హబ్ సెంటర్ మంజూరు చేసి సేవలు అందిస్తున్నామని అన్నారు. ఇందులో 30, 40 పరీక్షలు నిర్వహించడం లేదని తెలిసిందని ఇట్టి విషయములో జిల్లా కలెక్టర్ తో మాట్లాడి, మెరుగైన పరీక్షలు నిర్వహించాలని సూచించడం జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కొరవడిన వసతుల,సేవల గూర్చి వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి లేఖ వ్రాస్తానని తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రినీ పరిశీలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి జిల్లా కేంద్రములో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (మాత శిశు సంరక్షణ కేంద్రం) ను వార్డుల వారిగా కలియ తిరుగుతూ రోగులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు సావధానంగా విని వైద్యులకు పలు సూచనలు చేశారు.సిబ్బంది రోగులతో ఆప్యాయంగా,వినమరంగా మాట్లాడాలని,పరుష పదజాలం వాడరాదని హెచ్చరించారు.గర్భిణులు, నవజాత శిశువులను ఆప్యాయంగా పలకరించి తల్లుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్,వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్, నందిమల్ల.అశోక్, గంధం.పరంజ్యోతి,విజయ్ కుమార్, ఉంగ్లం. తిరుమల్, నాగన్న యాదవ్,హేమంత్ ముదిరాజ్,చిట్యాల.రాము, సుగూర్.మురళి సాగర్, గులాం ఖాదర్ ఖాన్,జోహెబ్ హుస్సేన్,చిట్యాల.రాము, నీలస్వామి,స్టార్.రహీమ్, హారీఫ్, బాగ్యరాజ్, చంద్రశేఖర్, గొర్ల.ప్రేమ్ కుమార్, సూర్యవంశం మునికుమార్, బాలరాజు,అలీం,లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్,కుమ్మరి.రామస్వామి, శిరీవాటి.శంకర్, తోట.శ్రీను తదితరులు పాల్గొన్నారు

# వర్షం యొక్క వరద తగ్గడానికి చెరువులను పునరుద్ధరిస్తాం..

వి.జగదీశ్వర్ గౌడ్..



-ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిధి

తెలంగాణ ప్రభుత్వం నగరంలోని అన్ని చెరువుల పునరుద్ధరణ కోసం కఠిన చర్యలు తీసుకుంటూ కృషి కొనసాగిస్తోందని అన్నారు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్, మంగళ వారం రోజు ఈఈ ఇరిగేషన్ శ్రీ నారాయణ ,ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ ఈఈ ఇంద్ర బాయి ,డీఈ శ్రీదేవి ,ఏఈ శ్రీ ప్రశాంత్ ,మన్యం నాయక్ ,ఇరిగేషన్ ఏఈ శ్రీనివాస్ రెడ్డి ,నియోజకవర్గ నాయకులు, కాలనీ నివాసులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాధాపూర్ డివిజన్ కానమేట్‌లోని మొండి కుంట చెరువు వద్ద నాళాల పునరుద్ధరణపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ వర్షాల సమయంలో నీరు నిల్వవడం వల్ల వరదల సమస్యలపై స్థానిక కాలనీ సభ్యులు తమ ఆందోళనలు వ్యక్తం చేశారు. అనంతరం,డీ సిల్టింగ్,బండ్ల మరమ్మతులు,పునరుద్ధరణ,కాల్వల పునరుద్ధరణపై దృష్టి సాధించడం జరుగుతుందని కాలనీ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,రాజేష్,ప్రశాంత్,రాము, చౌదరి,కిషోర్,రవి,వర్మ,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# ఎబియన్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అఫ్ మ్యూజిక్" రాగం నాగేందర్ యాదవ్ చే ప్రారంభోత్సవం..



ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి ప్రతినిది

శేరిలింగంపల్లి డివిజన్ లోగల స్ప్రింగ్ వ్యాలీలో నూతనంగా ఏర్పాటు చేసిన "ఎబియన్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అఫ్ మ్యూజిక్" ను శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని మ్యూజిక్ స్కూల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. నిర్వాహకులు కార్పొరేటర్ ని శాలువా కప్పి బోకే అందజేసి సత్కరించారు. కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. మ్యూజిక్ స్కూల్ ను ఏర్పాటు చేసుకోవడం ఎంతో సంతోషదాయకం అని అన్నారు. ఇలాంటి మ్యూజిక్ స్కూల్స్ మరిన్ని బ్రాంచ్ లుగా ప్రారంభించుకోవాలని అందుకు కస్టమర్లకు అన్ని సదుపాయాలు కల్పించి వారి మన్ననలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు జరీన్, ఐలేష్ యాదవ్, మ్యూజిక్ స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఎన్నికలు



భైంసా ప్రతినిధి -ప్రజా స్వేచ్ఛ

నిర్మల్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ పదవుల కోసం మంగళవారం ఏకగ్రీవ ఎన్నికలు నిర్వహించారు,సంస్కార్ స్కూల్లో నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షులుగా కదం మోహన్ రావు పటేల్ ఉపాధ్యక్షులుగా కదం పర్వాజి ప్రకాష్ రాటి పోతన్న ,జనరల్ సెక్రటరీగ: ఉప్పు రవీందర్ ,కోశాధికారిగా: శ్మిట్టపల్లి సాయినాథ్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమం నిర్మల్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి నిర్మల్ జిల్లా డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ నుండి సాయి కృష్ణ , తెలంగాణ యోగ అసోసియేషన్ నుండి అబ్జర్వర్ గంగాధర్ పర్యవేక్షణలో ఎన్నుకోవడం జరిగింది.ఈ ఎన్నికల్లో వివిధ మండలాల యోగా గురువులు, క్రీడాకారులు, అధికారులు, యోగ సభ్యులు ,మాజీ అధ్యక్షులు బాజీరావు బోస్లే పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రేషన్ షాప్ డీలర్ మారేశ్ కన్నా మృతి

కందుకూర్, -ప్రజా స్వేచ్ఛ

మహేశ్వరం నియోజకవర్గంలోని కోలన్ గూడ గ్రామానికి చెందిన రేషన్ షాప్ డీలర్ మారేశ్ కన్నా (40) సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించేలోపే మృతి చెందాడు. మృతుడికి నలుగురు కుమారులు విజయ్ కుమార్, వినోద్ కుమార్, విక్రమ్ కుమార్, చిట్టిబాబు ఉన్నారు. "ఇందిరమ్మ ఇల్లు వచ్చాకే మా పెళ్లిళ్లు జరుపుతామని నాన్న చెప్పారు. ఈ సమయంలో ఇలా జరిగిందంటే బాధ కలుగుతోంది" అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బీజేవైఎం నాయకుల ముందస్తు అరెస్ట్




ప్రజా స్వేచ్ఛ-వనపర్తి.
ఖిల్లా ఘనపూర్: ఆగస్టు 12 హైదరాబాద్లో ఆలయాల పైన జరిగిన దాడులను ఖండిచేనేందుకు బీజేవైఎం నాయకులు వెళ్తున్నారని, ముందస్తు సమాచారం మేరకు తెలిసి ఘనపూర్ పోలీస్ లు అరెస్ట్ చేయడం జరిగింది. అరెస్ట్ అయినా వారి లో బీజేవైఎం మండల అధ్యక్షులు గోపి ముదిరాజ్, ఉపాధ్యక్షులు వేణు మరియు, మాధవ్, బజరంగ్ దళ్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ బెస్త, ను ఘనపూర్ పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.

## 18న మున్నూరుకాపుల జన చైతన్య పాదయాత్ర



హైదరాబాద్-ప్రజా స్వేచ్ఛ
మున్నూరుకాపుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని మున్నూరుకాపు ఆత్మగౌరవ మహాధర్నా సేన రాష్ట్ర అధ్యక్షుడు ఉగ్గే శ్రీనివాస్ పటేల్ డిమాండ్ చేశారు. మున్నూరుకాపుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగట్టి మున్నూరు కాపుల్లో చైతన్యం తీసుకురాడానికి 20 రోజుల పాటు మహా పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. మంగళవారం కాచిగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ మున్నూరుకాపు కార్పొరేషన్ కు కమిటీని ఏర్పాటు చేసి నిధులను విడుదల చేయాలని, రాష్ట్ర దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న కాచిగూడ లోని మున్నూరుకాపు విద్యార్థి వసతి గృహాన్ని దేవాదాయ శాఖ పరిది నుంచి తొలగించి మున్నూరుకాపులకు అప్పగించాలని అన్నారు. కోకాపేటలో ప్రభుత్వం కేటాయించిన భూమిలో ఆత్మగౌరవ భవనం వెంటనే నిర్మించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న జనాభగణనలో చేపట్టనున్న కులగణనలో మున్నూరుకాపులు అందరూ పాల్గొనే విధంగా వారిలో చైతన్యం తీసుకురావడానికి ఈ పాదయాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 18వ తేదీన మహబూబ్ నగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద పాదయాత్ర ప్రారంభమవుతుందని, సెప్టెంబర్ 6వ తేదీన వరంగల్ జిల్లాలో పాదయాత్ర ముగుస్తుందన్నారు. మున్నూరుకాపులందరూ పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని ఉగ్గే శ్రీనివాస్ పటేల్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బత్తుల రాములు,కటికం మహేష్, అమరం శ్యామ్,పత్తి అనిల్, రాయని సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో విద్యార్థులకు నవోదయ పుస్తకాల పంపిణీ


ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య



నేరేడు చర్ల ప్రతినిధి ప్రజా స్వేచ్ఛ
ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య ను అందిస్తున్నారని విద్యార్థుల సంఖ్య పెరగాలనే ఉద్దేశంతో పాలకీడు మండల పరిధిలో ఉన్న కల్మెట్ తండా ప్రాథమిక పాఠశాల 5వ తరగతి విద్యార్థులకు సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర అధ్యక్షులు భూక్యా రాజు రాథోడ్ ఆధ్వర్యంలో జవహర్ నవోదయ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందిప్రభుత్వం పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే ప్రయత్నంలో భాగంగా ఈ కార్యక్రమం ను నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వినోద్, ఉపాధ్యాయులు ప్రశాంత్ జానపహాడ్ దర్గా గ్రామపంచాయతీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భూక్యా రాజశేఖర్ బంజారా,ధీరవత్ హుస్సేన్ నాయక్,బాణావత్ పచ్య పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సొమ్ము దాతలది- ఫొటోలు రేవంత్ రెడ్డి వి

-ప్రభుత్వం ఏఖాన(నయా పైసా)ఇవ్వకుండా ఫోటోలు ముద్రించుకోవడం సిగ్గుచేటు.
-సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి మాజీ మంత్రి




ప్రజా స్వేచ్ఛ వనపర్తి.
ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సందర్శనలో భాగంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, ప్రభుత్వ విధానాలపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వనపర్తి నియోజకవర్గంలో దశాబ్దాలుగా ప్రజల అత్యవసర పరిస్థితుల్లో సేవలు అందించడానికి అంబులెన్సులు అందుబాటులో ఉండేవి కావని, అనాటి పరిస్థితులలో మాజీ ఎం.పి రావుల.చంద్రశేఖర్ రెడ్డి, ఒక అంబులెన్స్ సమకూర్చినారని తర్వాత తాను మంత్రిగా నియోజకవర్గంలో అన్ని మండలాలకు కొల్లాపూర్, అలంపూర్ నియోజకవర్గలలో 9 అంబులెన్సులు కొన్ని సి.ఎస్.ఆర్ ఫండ్స్ ద్వారా వ్యక్తిగత సొమ్ముతో, శ్రేయోభిలాషులు, స్నేహితులు, దాతల సహకారంతో సమకూర్చడం జరిగిందని వివరించారు.
తాను బాధ్యత వహించి జిల్లా ప్రజల సౌకర్యకోసం సొంతంగా, దాతల సహాయంతో ఏర్పాటు చేస్తే సర్కార్ ఏకానా(నయా పైసా)ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత వాళ్ల ఫోటోలు ముద్రించుకోవడం సిగ్గుచేటు అని ఘాటుగా విమర్శించారు. సర్కార్ నిధులు ఇచ్చి స్టీకర్లు అతికించుకుంటే తప్పులేదు కానీ, దాతలు, తాను, శ్రేయోభిలాషులు సమకూర్చిన అంబులెన్స్ లమీద సీఎం.రేవంత్ రెడ్డి ఫోటోలు ముద్రించుకోవడం నిజంగా సిగ్గుచేటైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో, గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, పి.రమేష్ గౌడ్, నందిమల్ల అశోక్, గంధం పరంజ్యోతి, విజయకుమార్, ఉంగ్లం తిరుమల్, నాగన్న యాదవ్, హేమంత్ ముదిరాజ్, చిట్యాల రాము, సూగుర్ మురళి సాగర్, గులాం ఖాదర్ ఖాన్, జోహేబ్ హుస్సేన్, నీల స్వామి స్టార్ రహీమ్, హారిప్, భాగ్యరాజ్, చంద్రశేఖర్, గొర్ల ప్రేమ్ కుమార్, సూర్యవంశం మణికుమార్, బాలరాజు, ఆలిం, లక్ష్మణ్ గౌడ్, శివ గౌడు, కుమ్మరి రామస్వామి, శిరవాటి శంకర్, తోట శీను తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగా యాత్ర విజయవంతం చేయాలి





మెట్ పల్లి ప్రజా స్వేచ్ఛ :
మెట్ పల్లి పట్టణ బిజెపి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా యాత్ర విజయవంతం చేయాలని బిజెపీ పట్టణ శాఖ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో ఆగస్టు 10 నుండి 15వ తేదీ వరకు ప్రతి బూతులో తిరంగ యాత్ర నిర్వహించాలని కోరడం జరిగింది. ముఖ్యఅతిథి హర్ గర్ తిరంగా యాత్ర జిల్లా కన్వీనర్ రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తిరంగ జండాను ప్రతి ఇంటికి పంపిణీ చేసి 12,13 తేదీల్లో ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలని హర్ ఘర్ తిరంగా యాత్ర బైక్ ర్యాలీ నిర్వహించాలని అన్నారు. ఈ యాత్రలో యువ మోర్చా సభ్యులు ముఖ్య పాత్ర పోషించాలని ఇంకోక ముఖ్యమైన కార్యక్రమం స్వాతంత్ర్య సమర యోధుల విగ్రహాలు లేదా అమర వీరుల స్తూపాల దగ్గర శుభ్రపరచి దీపాలు వెలిగించి వారి త్యాగాలను స్మరించాలని పట్టణ స్థాయి సమావేశంలో కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుఖేందర్ గౌడ్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధోనికెళ్ళ నవీన్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు సుంకేటి విజయ్, కుడుకల రఘు, సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు జుంగుల అనిల్ గౌడ్, సత్యనారాయణ గౌడ్, మద్దెల లావణ్య , బొడ్ల నాగేష్ , కార్యదర్శులు అరిగేలా రాకేష్ , ముక్క నరేష్ , నరసయ్య , దండక మొగిలి, పాక రాజయ్య , కాదస్తు శ్రీనివాస్, గుంటుక హనుమాన్లు, కోశాధికారి తల్లోజి భాస్కర్, బీజేవైఎం జిల్లా నాయకులు బొడ్ల నరేష్ , బిజెపి నాయకులు పాంపట్టి ఆనంద్, జెట్టి రూపేష్ , ప్రదీప్, కలాలి రాజారెడ్డి, సుంకే అశోక్, పుల్ల సౌజన్య, నేమూరి వరలక్ష్మి , తప్పేట రజిని, బీజేవైఎం నాయకులు గోపవేణి రమేష్ యాదవ్, కలిగోట శ్రీకాంత్, భీమ్నాథ్ విజయ్, గుండవేని శేఖర్, అంబాల జగన్ తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ విద్యార్థిని దేవిశెట్టి దివ్య ప్రభ ప్రతిభ

-92.04 మార్కులతో ఉత్తీర్ణత సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



ప్రజా స్వేచ్ఛ
కాకినాడ జిల్లా జగ్గంపేట ప్రతినిధి
స్థానిక రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ మెగా డీఎస్సీ కోచింగ్ తీసుకుని డీఎస్సీ ఫలితాలలో 92.04 మార్కులతో ప్రతిభ క నపరిచిన దేవిశెట్టి దివ్య ప్రభను ఘనంగా సత్కరించి అభినందించి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ . ఈ సందర్భంగా దివ్య ప్రభ మాట్లాడుతూ పోలవరం నిర్వాసితులమైన మాకు గోకవరం మండలంలో నిర్వాసితులుగా ఉంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో జగ్గంపేట వచ్చినప్పుడు ఒక అమ్మాయి పెన్ను అందించి మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పెన్నుతో మెగాడీఎస్సి పై మొట్ట మొదటి సారి పెట్టాలని కోరడం జరిగిందని అందులో భాగంగా చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వెంటనే మొదటి సంతకం గా మెగా డీఎస్సీ పై పెట్టడం జరిగిందని, ఇదే అవకాశంగా డీఎస్సీలో ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరికతో ఆశగా ఎదురుచూస్తున్న నాకు సోషల్ మీడియాలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా మెగా డీఎస్సీ కి కోచింగ్ అందిస్తున్నారని తెలిసి అందులో చేరడం జరిగిందని, ఉభయ రాష్ట్రాల్లోని కార్పొరేట్ పేకాలిటీ, అనుభవజ్ఞులైన అధ్యాపకులను తీసుకొచ్చి అత్యుత్తమ కోచింగ్ అందించడమే కాకుండా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా,టీచర్ ఎలిజిబిలిటీ టెట్, డీఎస్సీ మెటీరియల్ తోపాటు ఉచిత భోజనం వసతి కల్పించడం , ఇబ్బందులు లేకుండా బస్సు షెల్టర్ నిర్మించడం,ప్రతిరోజు ప్రైవేట్ క్లాసులు చెప్పించి మళ్లీ ప్రైవేటు బస్సులలో మా గమ్యస్థానాలకు చేర్చడం మే కాకుండా జ్యోతులనెహ్రూ ఫౌండేషన్ చైర్మన్ జ్యోతుల మణిమ్మ వచ్చి మా యోగక్షేమాలు,వసతులతో పాటు మాకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారని అదేవిధంగా జ్యోతుల నవీన్ కుమార్ కూడా నిరంతరం మాపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మాకు ఏమేమి కావాలో అవన్నీ సమకూర్చే వారిని ఈరోజు ఈ డీఎస్సీలో ఇన్ని మార్కులు సాధించానంటే అది ఒక జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ అందించిన కోచింగ్ వల్లే సాధ్యమైందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు,రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు, కందుల చిట్టిబాబు, కంటే ఉదయభాస్కర్,తోలేటి సూర్యనారాయణ,నీలం చక్రధర్ రావు,పడాల బాలాజీ ముమ్మిడివరపు సురేష్,గద్దే మారుతి , పుర్రె సూరన్న తదితరులు పాల్గొన్నారు.

# నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందం ఏర్పాటు : సీపీ అవినాష్ మహంతి...



ప్రజా స్వేచ్ఛ శేరిలింగంపల్లి
చందానగర్ ఖజానా జ్యువెలరీ బంగారం షాప్ దొంగతనం కేసులో నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి తెలిపారు.చోరీ ఘటనపై మాట్లాడిన సీపీ.. 10.35 గంటలకు బైక్ లపై వచ్చిన ఆరుగురు నిందితులు మాస్క్ లు ధరించి షాప్ లోకి చొరబడ్డారని, అందులో ముగ్గరి వద్ద గన్ లు ఉన్నట్లు తెలిపారు. 10.35 నిమిషాల నుండి 10.45 నిమిషాల వరకు నిందితులు షాప్ లోనే ఉన్నారని, షాప్ లోకి చొరబడిన నిందితులు ముందుగా సీసీ టీవీ కెమెరాపై కాల్పులు జరిపారని, అనంతరం లాకర్ తాళాలు ఇవ్వాలంటూ అసిస్టెంట్ మేనేజర్ సతీష్ కుమార్ పై కాల్పులు జరిపారని, అతని కాలుకు గాయాలు అయినట్లు తెలిపారు. ఘటన స్థలంలో రెండు ఖాళీ క్యాట్రిడ్జ్ లు దొరికాయని అన్నారు. నిందితులు షాప్ లో కేవలం 10 నిమిషాలు మాత్రమే ఉన్నారని, స్పాట్ లో దొరికిన వెండి వస్తువులను దోచుకెళ్లారని, ఎంత మొత్తంలో చోరీ జరిగింది అనేది ఇంకా స్పష్టత లేదన్నారు సీపీ అవినాష్ మహంతి. నిందితులనుపట్టుకునేందుకు 6 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని, చుట్టుపక్కల జిల్లాల పోలీసులను, టోల్ గేట్ల వద్ద కూడా ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టామన్నారు. నిందితులు ఎవరు, ఎక్కడి నుంచి వచ్చారు అనేదానిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# బిజినెస్

## జీరో ఎలక్ట్రోలైట్ డ్రింక్‌ను విడుదల చేసిన ఓఆర్ఎస్ఎల్




**హైదరాబాద్**

భారతదేశంలో నంబర్ 1 ఎలక్ట్రోలైట్ డ్రింక్ అయిన ఓఆర్ఎస్ఎల్ (ORSLfi) ఓఆర్ఎస్ఎల్ జీరో ను విడుదల చేయటం ద్వారా దాని ఎలక్ట్రోలైట్ మరియు హైడ్రేషన్ పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. దీనిలో చక్కెర జోడించబడలేదు. ఈ ఎలక్ట్రోలైట్ పానీయం అసలైన మామిడి గుజ్జుతో తయారు చేయబడింది. ఈ విడుదలతో , కెన్‌వ్యూ దాని బ్రాండ్ ఓఆర్ఎస్ఎల్ తో భారతీయ వినియోగదారుల మారుతున్న , విభిన్న అవసరాలను తీర్చడంలో సహాయపడే సమగ్రమైన సైన్స్-ఆధారిత హైడ్రేషన్ సొల్యూషన్స్ పోర్ట్‌ఫోలియోను అందించడానికి దాని నిబద్ధతను బలోపేతం చేస్తుంది. రోజువారీ ఆరోగ్యం కోసం రూపొందించబడిన ఓఆర్ఎస్ఎల్ జీరో మ్యాంగో ఎలక్ట్రోలైట్ డ్రింక్, రుచికరమైన, మెరుగైన హైడ్రేషన్‌ను అందించే మూడు ముఖ్యమైన ఎలక్ట్రోలైట్‌లను నిజమైన మామిడి గుజ్జు మరియు అసలు జోడించని చక్కెరతో మిళితం చేస్తుంది. ఓఆర్ఎస్ఎల్ జీరో ఎలక్ట్రోలైట్ డ్రింక్‌లోని కనీస కేలరీలు సహజంగా లభించే మామిడి గుజ్జులోని చక్కెరల నుండి వస్తాయి. తమ జీవనశైలిలో భాగంగా కేలరీల పట్ల శ్రద్ధ వహించే మరియు చక్కెర తీసుకోవడం పట్ల అమిత జాగ్రత్తగా ఉండే వ్యక్తులకు అనువైన ఓఆర్ఎస్ఎల్ జీరో ఎలక్ట్రోలైట్ డ్రింక్ మెరుగైన వెల్నెస్ కోసం అవసరమైన ఎలక్ట్రోలైట్‌లను తిరిగి నింపడంలో సహాయపడుతుంది. ఈ ఆవిష్కరణ గురించి కెన్వ్యూ ఇండియా, సెల్ఫ్-కేర్ బిజినెస్ హెడ్ ప్రశాంత్ షిండే మాట్లాడుతూ "ఇటీవలి సంవత్సరాలలో, వినియోగదారులు పోషకాహార పరిష్కారాలను ఎక్కువగా కోరుకోవడం గమనించాము. ఓఆర్ఎస్ఎల్ జీరో ఎలక్ట్రోలైట్ డ్రింక్ మామిడి యొక్క రుచులతో చక్కెర జోడించని రీతిలో రీహైడ్రేషన్‌ను అందించడంలో సహాయపడుతుంది" అని అన్నారు.

## మహిళలకు ఇది కదా కావాల్సింది.. రికార్డ్ స్థాయిలో తగ్గిన బంగారం ధర.

గత కొన్ని రోజులుగా పరుగులు పెడుతున్న బంగారం ధరలు.. ఒక్కసారిగా భారీగా తగ్గుముఖం పట్టింది. రికార్డ్ స్థాయిలో పసిడి ధరలు తగ్గడం మహిళలకు శుభవార్తేనని చెప్పొచ్చు. ప్రస్తుతం తులం ధర లక్ష రూపాయలకుపైగా కొనసాగుతున్న నేపథ్యంలో మంగళవారం తులం ధరపై ఏకంగా 900 వరకు తగ్గింది. ప్రస్తుతం 24 క్యారెట్ల పసిడి ధర రూ. రూ.1,01,400 వద్ద కొనసాగుతోంది. ఇదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.92,950 వద్ద ఉంది.ఇక వెండి విషయానికొస్తే..ఇది కూడా రికార్డ్ స్థాయిలో తగ్గింది. కిలో వెండిపై ఏకంగా 2000 రూపాయల వరకు పతనమైంది. ప్రస్తుతం కిలో సిల్వర్ ధర రూ.1,15,000 వద్ద ఉంది. అయితే హైదరాబాద్, చెన్నై, కేరళ రాష్ట్రాల్లో మాత్రం కిలో వెండి 1,25,000 వద్ద ఉంది వరుసగా ఐదు రోజులుగా పెరుగుతూ వస్తున్న పసిడి ధర.. మంగళవారం భారీగా తగ్గింది. దేశ రాజధానిలో 10



గ్రాముల బంగారం ధర రూ.900 తగ్గి రూ.1,02,520 వద్ద ముగిసింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, ఆగస్టు 8, శుక్రవారం నాడు, 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం రూ.800 పెరిగి 10 గ్రాములకు రూ.1,03,420కి చేరుకుంది. గత సెషన్‌లో 10 గ్రాములకు రూ.1,03,000 గరిష్ట స్థాయిలో ఉన్న 99.5 శాతం స్వచ్ఛత కలిగిన బంగారం సోమవారం నాడు రూ.900 తగ్గి 10 గ్రాములకు రూ.1,02,100కి చేరుకుంది (అన్ని పన్నులతో సహా). శుక్రవారం వరకు గత ఐదు సెషన్లలో బంగారం 10 గ్రాములకు రూ.5,800 పెరిగింది. హెచ్‌డిఎఫ్‌సి సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ (కమోడిటీస్) సౌమిల్ గాంధీ ప్రకారం.. మార్కెట్లో సానుకూల వాతావరణం, సురక్షితమైన పెట్టుబడి సాధనాలకు డిమాండ్ తగ్గడం వల్ల బంగారం బలహీనపడింది. దీనితో పాటు రష్యా-ఉక్రెయిన్ వివాదంపై ఈ వారం అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య ఉద్రిక్తత కూడా తగ్గింది.


## ఆగస్టులో లాంచ్ అయ్యే స్మార్ట్ ఫోన్‌లు ఇవే..

### ఇప్పుడు సరికొత్త మోడళ్లు!

స్మార్ట్‌ఫోన్ కంపెనీలు సాధారణంగా ఎప్పటికప్పుడు కొత్త మోడల్ స్మార్ట్‌ఫోన్‌లను విడుదల చేస్తాయి. ఈ విషయంలో ఈ నెలలోనే ప్రముఖ కంపెనీల నుండి స్మార్ట్‌ఫోన్‌ల క్యూ ఉంది. ముఖ్యంగా గూగుల్, వివో, ఒప్పో, రియల్‌మి వంటి కంపెనీల నుండి కొత్త మోడల్ స్మార్ట్‌ఫోన్‌లు లాంచ్ చేయడానికి సిద్ధంగా ఉన్నాయి. ఈ పరిస్థితిలో కొత్తగా విడుదల చేసిన ఈ స్మార్ట్‌ఫోన్‌ల ధర, ప్రత్యేక లక్షణాల గురించి తెలుసుకుందాం.



**గూగుల్ పిక్సెల్ 10 సిరీస్:** గూగుల్ తన పిక్సెల్ 10 సిరీస్ స్మార్ట్‌ఫోన్‌లను ఆగస్టు 20, 2025 న విడుదల చేయనుంది. ఈ స్మార్ట్‌ఫోన్‌లలో పిక్సెల్ 10, పిక్సెల్ 10 ప్రో, పిక్సెల్ 10 ప్రో XL ఉన్నాయి. గూగుల్ తన మొట్టమొదటి ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్ పిక్సెల్ 10 ప్రో ఫోల్డ్‌ను కూడా విడుదల చేయనుంది. పిక్సెల్ 10 ప్రో ఫోల్డ్ ధర రూ.79,999 నుండి రూ.1.7 లక్షల మధ్య ఉంటుందని భావిస్తున్నారు.



**రియల్‌మి పి 4 ప్రో:** రియల్‌మీ రియల్‌మీ P4 ప్రో 5G స్మార్ట్‌ఫోన్ ఆగస్టులో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ స్మార్ట్‌ఫోన్ 8 GB RAM, 256GB స్టోరేజ్ కలిగి ఉంటుందని చెబుతున్నారు. ఈ స్మార్ట్‌ఫోన్ ధర రూ. 24,999- రూ.30,990 మధ్య ఉండవచ్చని చెబుతున్నారు.

## కెప్టెన్‌గా తొలి ఐసీసీ అవార్డు.. నాలుగోసారి 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'గా గిల్..!

ఇంగ్లండ్ పర్యటనలో దంచికొట్టిన శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా తొలి ఐసీసీ అవార్డు అందుకున్నాడు. అండర్సన్ - టెండూల్కర్ ట్రోఫీలో సారథిగా జట్టును ముందుండి నడిపించిన గిల్.. ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' గా ఎంపికయ్యాడు. జూలై నెలకుగానూ అతడు ఈ అవార్డును కైవసం చేసుకున్నాడు.ఇంగ్లండ్ గడ్డపై పరుగలు వరద పారించిన అతడు ఆ జట్టు నాయకుడు బెన్ స్టోక్స్, దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ వియాన్ మల్డర్ కంటే అత్యధిక ఓట్లతో విజేతగా నిలిచాడు. విశేషం ఏంటంటే.. గిల ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు గెలుపొందం ఇది నాలుగోసారి. పురుషుల క్రికెట్‌లో మరెవరూ ఇన్నిసార్లు ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు అందుకోలేదు.

**ఈ అవార్డు ఎంతో ప్రత్యేకం**

'జూలై నెలకు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డుకు





ఎంపికవ్వడం గొప్పగా అనిపిస్తోంది. టెస్టు కెప్టెన్‌గా అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన చేసినందుకు ఈ అవార్డు రావడం ఎంతో ప్రత్యేకంగా అనిపిస్తోంది. ఇంగ్లండ్ పర్యటనలో బర్మింగ్‌హమ్‌లో సాధించిన ద్విశతకాన్ని నేను కలకాలం గుర్తించుకుంటాను' అని గిల్ వెల్లడించాడు. సీనియర్ల గైర్హాజరీలో టెస్టు జట్టు పగ్గాలు అందుకున్న గిల్ తొలి సిరీస్‌లోనూ తన తడాఖా చూపించాడు. ఒక డబుల్ సెంచరీ, రెండు సెంచరీలతో కలిపి 754 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డు గెలుపొందాడీ స్టార్ ప్లేయర్.

**2023 జనవరిలో**

గత రెండేళ్ల నుంచి భీకర ఫామ్‌లో ఉన్న గిల్.. తొలిసారి 2023 జనవరిలో ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలిచాడు. అదే ఏడాది సెప్టెంబర్‌లోనూ తన బ్యాట్ పవర్ చూపించిన ఈ యువకెరటం మరోసారి విజేతగా నిలిచాడు. 2025 ఫిబ్రవరిలోనూ నామినేట్ అయిన గిల్ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు తన్నుకుపోయాడు. తొలి మూడు పర్యాయాలు పరిమిత ఓవర్ల క్రికెట్‌లో విజేతగా అవతరించిన ఈ డాషింగ్ బ్యాటర్.. ఈసారి టెస్టు క్రికెట్‌లోనూ తనకు తిరుగులేదని చాటాడు.

## ఆసియాకప్ కోసం టీమిండియా సెలక్షన్.. జైస్వాల్. సుదర్శన్ ఎంపిక డౌటే !

బెంగుళూరు: సెప్టెంబర్‌లో జరగనున్న ఆసియాకప్ వన్డే క్రికెట్ టోర్నీ కోసం టీమిండియా జట్టును ఎంపిక చేయనున్నారు. ఆగస్టు 19 లేదా 20వ తేదీన అజిత్ అగార్కర్ నేతృత్వంలోని బీసీసీఐ సెలక్షన్ కమిటీ భారత బృందాన్ని ప్రకటించనున్నది. అయితే సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ స్పోర్ట్స్ సైన్స్ ఇచ్చే నివేదిక ఆధారంగా సెలక్షన్ కమిటీ వన్డే జట్టును ప్రకటిస్తుంది. ప్రస్తుతం వన్డే కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా బెంగుళూరులోని అకాడమీలోనే బ్యాటింగ్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. టాప్ ఫైవ్ బ్యాటర్ల జాబితాలో అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా ఉండే అవకాశాలు ఉన్నాయి.టీ20 ర్యాంకింగ్స్‌లో ప్రస్తుతం అభిషేక్ శర్మ నెంబర్ వన్ పొజిషన్‌లో ఉన్నాడు. గత సీజన్‌లో సంజూ శాంసన్ కూడా



ఉత్తమ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. టెస్టుల్లో టాప్ ఫామ్‌లో ఉన్న శుభమన్ గిల్‌ను కూడా పక్కన పెట్టే పరిస్థితి లేదు. అయితే టాప్ ఆర్డర్‌లో మేటి పర్ఫార్మర్లు ఉన్న నేపథ్యంలో.. సెలెక్టర్లకు ఇప్పుడు సమస్యగా మారే అవకాశం ఉన్నది. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ లాంటి బ్యాటర్లకు వన్డే జట్టులో చోటు దొరకడం డౌట్‌గా కనిపిస్తోంది. కేఎల్ రాహుల్ కూడా వన్డేల్లో కీపర్‌గా ప్లేస్ సంపాదించడం కష్టమే. ఎందుకంటే అతను మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్ చేసే పరిస్థితి లేదు. ఫస్ట్ కీపర్ ఛాయిస్‌లో సంజూ శాంసన్ ఉన్నాడు. ఇక సెకండ్ కీపర్ స్థానంలో జితేశ్ శర్మ, ధ్రువ్ జురెల్ ఉన్నారు. ఆ ఇద్దరు కూడా మంచి ఫామ్‌లో ఉన్నారు. ఆల్‌రౌండర్ పాత్రలో హార్దిక్ పాండ్యా ఫస్ట్ ఛాయిస్‌గా ఉన్నాడు. ఇక ప్రస్తుతం గాయంతో ఉన్న నితీశ్ కుమార్ రెడ్డికి చోటు దక్కకపోవచ్చు. శివం దూబేకు కూడా చోటు దక్కే అవకావం ఉన్నది. స్పిన్ బౌలింగ్ ఆల్‌రౌండర్ల జాబితాలో అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్ అందుబాటులో ఉన్నారు. స్పీడ్ బౌలర్లలో బుమ్రా, అర్షదీప్ తమ స్థానాలను ఫిక్స్ చేసుకున్నారు. ఇక ప్రసిద్ధ్ కృష్ణ.. హర్షిత్ రాణా మరో స్థానం కోసం పోటీపడనున్నారు.ఆసియా కప్ సెప్టెంబర్ 9వ తేదీ నుంచి ప్రారంభంకానున్నది.

# స్పోర్ట్స్

## బ్రెవిస్ అజేయ శతకం..

### ఆస్ట్రేలియాపై రికార్డు స్కోర్ బాదిన సఫారీలు




ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ విజేత దక్షిణాఫ్రి పొట్టి క్రికెట్‌లోనూ రికార్డులు తిరగరాస్తోంది. లార్డ్స్ మైదానంలో ఆస్ట్రేలియాను చిత్తు చేసి తొలిసారి ఐసీసీ టైటిల్ గెలుపొందిన సఫారీ టీమ్ ఈసారి ఆసీస్‌పైనే రికార్డు స్కోర్ బాదింది. టీ20ల చరిత్రలో అత్యధిక స్కోర్ నమోదు చేసింది మర్క్‌రమ్ బృందం. యువకెరటం డెవాల్డ్ బ్రెవిస్ విధ్వంసక శతకంతో చెలరేగగా 218 పరుగులు చేసింది ప్రొటీస్ టీమ్. గతంలో కంగారూ జట్టుపై 204 అత్యధికంగా ఉండేది. డార్విన్ మైదానంలో మంగళవారం జూనియర్ డివిలియర్స్ వీరకొట్టుడు కొట్టడంతో 9 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఈ రికార్డు తుడిచిపెట్టుకుపోయింది.ఈ రోజుల్లో పొట్టి క్రికెట్‌లో రెండొందలు కొట్టడం సాధారణం అయిపోయింది. ప్రతి సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌లోనైనా 200 ప్లస్ స్కోర్ నమోదవుతోంది. డబ్ల్యూటీసీ ఛాంపియన్ దక్షిణాఫ్రికా ఈసారి విధ్వంసక ఆటతో 218 రన్స్ బాదింది. బలమైన బౌలింగ్ లైనప్ కలిగిన ఆస్ట్రేలియాపై డెవాల్డ్ బ్రెవిస్ (125 నాటౌట్) తుఫాన్ ఇన్నింగ్స్ ఆడడంతో కొండంత స్కోర్ చేసింది.దిగ్గజ బ్యాటర్ డివిలియర్స్‌ను తలపడించే ఆటతో ఈ యంగ్‌స్టర్ 56 బంతుల్లోనే 12 ఫోర్లు, 8 సిక్సర్లతో శతకగర్జన చేశాడు. ట్రిస్టన్ స్టబ్స్(31) మెరుపులు తోడవ్వడంతో ప్రొటీస్ జట్టు నిర్ణీత ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి భారీ స్కోర్ చేసింది. గతంలో రెండు పర్యాయాలు కంగారూలపై రెండొందలు కొట్టింది దక్షిణాఫ్రికా. 2016లో జొహన్నెస్‌బర్గ్ మైదానంలో 204 -7, ఇదే గ్రౌండ్‌లో 2006లో 201-4 స్కోర్ బాదింది సఫారీ టీమ్.



# ఆ సినిమా అంత కంఫర్ట్ గా అనిపించలేదు..

## ఓ ఛాలెంజ్‌లా తీసుకున్నా.. అనుపమ..

అనుపమ పరమేశ్వరన్.. ప్రత్యేకంగా పరిచయం అవసరంలేని హీరోయిన్. ప్రేమమ్ సినిమాతో మలయాళంలో నటిగా సినీప్రయాణం స్టార్ట్ చేసిన ఈ అమ్మడు.. ఎక్కువగా తెలుగులోనే సినిమాలు చేసింది. హిట్టు, ప్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరించింది.అంతేకాదు.. ఈ అమ్మడు ఎక్కువగా హోమ్లీ పాత్రలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంది. పెద్దగా గ్లామర్ షో చేయకుండా కర్లీ హెయిర్.. చూడచక్కని అందం.. సహజ నటనతో జనాలను కట్టిపడేసింది. కానీ కెరీర్ మొత్తంలో మొదటిసారి టిల్లు స్క్వేర్ సినిమమతోత తనలోని కొత్త యాంగిల్ పరిచయం చేసింది.ఇందులో గ్లామరస్ పాత్రలో.. స్కర్ట్స్ వేసుకుని.. లిప్ లాక్ సీన్లలో కనిపించేసరికి అభిమానులు షాకయ్యారు. అనుపమ ఇలాంటి పాత్రలో కనిపించడమేంటీ అని ఆశ్చర్యపోయారు. తాజాగా ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలు చెప్పుకొచ్చింది అనుపమ. ఆమె నటించిన పరదా ఈ సినిమా ఈ నెల 22న విడుదల కానుంది.టిల్లు స్క్వేర్ సినిమా సమయంలో తాను అంతగా కంఫర్ట్ లేరన్న విషయాన్ని బయటపెట్టింది. తన అభిమానులకు అలాంటి పాత్ర చేయడం నచ్చలేదని.. ఆ సినిమాలో చేసిన క్యారెక్టర్ ఒప్పుకోవడానికి చాలా టైమ్ పడ్డిందని.. చెయ్యాలా వద్దా అని చాలాసార్లు ఆలోచించానని తెలిపింది.సెట్ కు వెళ్లి 100 శాతం కాన్ఫిడెంట్ గా లేకుండా చేసిన సినిమా అది.. కానీ సినిమాలో గానీ.. ప్రమోషన్లలో గానీ ఆ డ్రెస్సులు వేసుకోవడం అంతగా కంఫర్ట్ గా అనిపించలేదు. వేర్వేరు సినిమాల్లో చేసినట్లే ఇది ఓ ఛాలెంజ్ లా అనిపించింది. ఆ పాత్ర చాలా బలమైనదని భావించాను. సినిమా రిలీజ్ అయ్యాక కూడా హీరోకు సమానంగా ఉందని అన్నారు అంటూ చెప్పుకొచ్చింది.




# అక్షయ్‌కుమార్, అర్షద్ వార్సీ 'జాలీ ఎల్ఎల్‌బీ 3' టీజర్ రిలీజ్

బాలీవుడ్ స్టార్ నటులు అక్షయ్‌కుమార్ , అర్షద్ వార్సీ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'జాలీ ఎల్ఎల్‌బీ 3'. కోర్టు రూమ్ డ్రామాగా రాబోతున్న ఈ చిత్రం 'జాలీ ఎల్ఎల్‌బీ' సిరీస్‌లో రాబోతున్న మూడో చిత్రం. మొదటి చిత్రంలో జాలీగా అర్షద్ వార్సీ నటించి హిట్‌ని అందుకోగా.. రెండో పార్టులో అక్షయ్‌కుమార్ జాలీగా నటించి హిట్‌ని అందుకున్నాడు. ఇప్పుడు వీరిద్దరూ కలిసి జాలీ ఎల్ఎల్‌బీ 3లో రాబోతున్నారు. ఈ సినిమాకు సుభాష్ కపూర్ దర్శకత్వం వహిస్తుండగా.. అలోక్ జైన్, అజిత్ అంధారే నిర్మిస్తున్నారు. ఈ చిత్రం సెప్టెంబర్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రాబోతున్న ఈ టీజర్ ఫుల్ ఫన్నీగా సాగింది.

# నెగెటివ్ పీఆర్‌పై పూజాహెగ్డే ఇంట్రెస్టింగ్ కామెంట్స్

తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని భామ పూజాహెగ్డే. చాలాకాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న పూజాహెగ్డే ప్రస్తుతం రజినీకాంత్ నటిస్తోన్న కూలీలో మోనికా సాంగ్‌లో మెరువబోతుందని తెలిసిందే. అయితే సినిమా స్టార్లపై నెగెటివ్ పీఆర్ (ప్రచారం), సోషల్ మీడియాలో ట్రోలింగ్స్ రావడం కొత్తేమీ కాదు.గతేడాది తనపై జరిగిన పెయిడ్ నెగెటివ్ పీఆర్ క్యాంపెయిన్ గురించి తొలిసారి స్పందించిన పూజా హెగ్డే తనను ఎలా తీవ్రంగా ట్రోల్ చేశారో, తనను టార్గెట్ చేసినప్పుడు తనకు ఎలా అనిపించిందో ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో షేర్ చేసుకుంది. నెగెటివ్ పీఆర్ తనతోపాటు తన కుటుంబంపై ఎలాంటి ప్రభావాన్ని చూపించిందో చెప్పింది పూజాహెగ్డే.నాపై నెగెటివ్ పీఆర్ మొదలైనప్పుడు ఓ విషయాన్ని చదివిన మా అమ్మ వారంతా ఎందుకిలా చెప్తున్నారు..అని అడిగింది. అయితే దాన్ని నేనొక ప్రశంసగా తీసుకుంటా. ఎందుకంటే ఒకవేళ ఎవరైనా మనల్ని కిందకి తోయాలని చూస్తే.. మనం వారి కంటే పైన ఉన్నామని అర్థం. నా కంటే పైన ఉన్న వ్యక్తిని మాత్రమే నేను కిందికి లాగగలను. అందుకే అమ్మతో నేను 'సరే అమ్మా.. వారిని అలాగే వదిలేయ్' అని చెప్పేదాన్ని అని పూజా హెగ్డే వెల్లడించింది.అంతేకాదు తాను కర్మ అంటే చాలా భయపడతానని చెప్పింది పూజాహెగ్డే. మనం చేసిన ఏ మంచైనా, చెడైనా.. మళ్లీ తిరిగొస్తాయన్న కర్మ సిద్ధాంతాన్ని తాను బలంగా నమ్ముతానని చెప్పింది. నేను స్క్రీన్‌పై కనిపించినప్పుడు జనాలు పేపర్లు విసిరేసి నాపై చూపించే ప్రేమ ప్రత్యక్షంగా కనిపిస్తుందని.. అభిమానులు, ప్రేక్షకులు ఎయిర్‌పోర్టులో నన్ను సెల్ఫీలు అడుగుతుంటారు. వారే కల్మషం లేని నిజమైన ప్రేమ చూపించే వ్యక్తులు.. అని చెప్పింది. సోషల్ మీడియాలో కనిపించేవారంతా నిజమైన వారు కాదని.. వారంతా నకిలీ (ఫేక్) వ్యక్తులంది పూజా హెగ్డే. మీరు ఒకవేళ వారి పేర్లపై క్లిక్ చేస్తే ఆ పేర్లపై ఎలాంటి పోస్టులు కనిపించవని.. దారుణంగా ట్రోల్స్ చేసే వ్యక్తులెవరో తనకు తెలియదన్నది పూజాహెగ్డే. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట రౌండప్ చేస్తున్నాయి.






# జాన్వీ కపూర్ 'పరమ్ సుందరి' ట్రైలర్ చూశారా.!

బాలీవుడ్ యువ నటులు జాన్వీ కపూర్, సిద్ధార్థ్ మల్హోత్రా జంటగా నటిస్తున్న తాజా చిత్రం 'పరమ్ సుందరి' ఈ సినిమాకు తుషార్ జలోటా దర్శకత్వం వహిస్తుండగా.. మ్యాడాక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై దినేశ్ విజన్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 29న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే పంజాబీ, మలయాళీ ప్రేమకథాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. ప్రస్తుతం ఆకట్టుకుంటున్న ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి. ఈ చిత్రంలో సంజయ్ కపూర్, మంజ్యోత్ సింగ్, రెంజి పనీకర్ వంటి నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# కేరాఫ్ కంచరపాలెం' దర్శకుడి కొత్త సినిమా.. టైటిల్ ఇదే

కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో స్టార్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వెంకటేశ్ మహా చాలా రోజుల తర్వాత తన కొత్త సినిమాను ప్రారంభించాడు. వెంకటేశ్ మహా దర్శకత్వంలో రాబోతున్న తాజా చిత్రం రావుబహదూర్ . ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతున్నాడు. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఇందులో సత్యదేవ్ రావు బహదూర్ అనే జమీందార్ పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తుంది. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై అనురాగ్ రెడ్డి, చింత గోపాలకృష్ణ రెడ్డి, శరత్ చంద్ర నిర్మించబోతున్నారు. ఈ ఫస్ట్ లుక్ చూస్తుంటే.. సత్యదేవ్ వృద్ధుడి పాత్రలో ఉండగా.. అతడి చుట్టు చిన్నపిల్లలు ఉండడం చూడవచ్చు. ఈ సినిమాను వచ్చే ఏడాది సమ్మర్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.

Printed published and woned by Tarigolpula Lakshmi, mahender ,printers karshak Art Printers, Hyderabad and published by office 2-6-376, Jaipuri colony,Nogole village,Uppal mandal, district Ranga Reddy,Post GSI,500068-Telangana RNI NO.APTEL/2012/46853 . Email ID : Prajaswecha@gmail.com, website, www.Prajaswecha.com cell 9381910611, 79892 89492